


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప అన్నమయ్య

శనివారం | 28 ఫిబ్రవరి 2026

పేజీలు 8




# వైకాపా డ్రామాలు తిప్పికొడదాం

-అభివృద్ధి,సంక్షేమం ప్రజలలోకి తీసుకెళ్దాం

-పార్టీ కార్యకర్తలను విమర్శిస్తే సహించే ప్రసక్తే లేదు

-అధికారుల తీరుపై చమర్తి ఆగ్రహం

2లో..




## పులివెందులలో సిబిఐ అధికారులు

-వైఎస్ వివేక హత్య కేసులో అనుమానితులను విచారిస్తున్న సిబిఐ



**పులివెందుల మేజర్ న్యూస్:** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసును రెండు సంవత్సరాల తర్వాత సిబిఐ మళ్లీ విచారణ చేపట్టింది. అందులో భాగంగా శుక్రవారం సిబిఐ అధికారులు పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు. వైయస్ వివేకా నంద రెడ్డి హత్యకేసు దర్యాప్తుకు సంబంధించి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సిబిఐ అధికారులు అనుమాని తులను విచారించేందుకు పులివెందులకు రావడం జరిగింది. వైయస్ వివేకానంద రెడ్డి కుమార్తె వైఎస్ సునీత సుప్రీంకోర్టులో వైయస్ ప్రకాశ్ రెడ్డి మనవడు అర్జున్ రెడ్డి కిరణ్ కుమార్ యాదవ్ మహేంద్ర యాదవ్ భరత్ కుమార్ యాదవుల మధ్య ఫోన్ సంభాషణలు జరిగాయని సుప్రీంకోర్టులో మిగతా 2లో



# కన్నీరు పెట్టిస్తున్న కేపీ ఉల్లి

- ఆకాశం నుంచి పాతాళానికి పడిపోయిన ధర! - లబోదిబోమంటున్నా రైతన్నలు

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గంలోని ఉల్లి రైతుల పరిస్థితి ఇప్పుడు ːఅడకత్తెరలో పోకచెక్కːలా మారింది. వేలాది ఎకరాల్లో అహర్నిశలు శ్రమించి పండించిన కేపీ ఉల్లి ( కృష్ణాపురం ఉల్లిగడ్డలు) మరియు రెడ్ ఆనియన్ పంట, అటు దళారుల దోపిడీకి, ఇటు మార్కెట్ ధరల పతనానికి బలవుతోంది. గత నెలలో ఉన్న ధరతో పోలిస్తే ఇప్పుడు కనీసం పెట్టుబడి కూడా రాకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు.

**15000 నుండి 1800కు!**

కేవలం ఒక్క నెల వ్యవధిలోనే ఉల్లి ధర ఊహించని విధంగా పడిపోయింది. గత నెలలో బస్తా ధర 15,000 రూపాయల వరకు పలకగా, ప్రస్తుతం మార్కెట్లో కేవలం 1800 నుంచి 2,000 రూపాయలకే అడుగుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ఎగుమతులు తగ్గడం, స్థానిక దళారుల సిండికేట్ కావడమే దీనికి ప్రధాన కారణమని తెలుస్తోంది.ధరతగ్గడమే కాకుండా, దళారులు బరువు విషయంలో కూడా రైతులను దారుణంగా మోసం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా ఉండాల్సిన బరువు కంటే అధికంగా, ఏకంగా 130కేజీలను ఒక బస్తాగా పరిగణించి ధర కడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్కువ ధరకే ఎక్కువ సరుకును లాక్కొంటూ రైతుల శ్రమను దోచుకుంటు న్నారని విమర్శలు వస్తున్నాయి?.మైదుకూరు నియోజకవర్గంలోని దువ్వూరు మండలంలో ఎక్కువగా ఉల్లి పంటను సాగు చేస్తారు. కేపీ ఉల్లికి దేశీయంగా కంటే విదేశాల్లోనే ఎక్కువ డిమాండ్ ఉంటుంది. ఇక్కడి మిగతా 2లో

## దొడ్ల డైరీ వద్ద లారీ స్కూటర్ ఢీ

# భార్యాభర్తలు మృతి..!

**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్:** బద్వేల్ పట్టణానికి సమీపంలో ఉన్న దొడ్ల డైరీ వద్ద లారీ స్కూటర్ ఢీకొనడంతో స్కూటర్లో ప్రయాణిస్తున్న భార్యాభర్తలు ఇద్దరు అక్కడికక్కడ మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు బద్వేల్ మున్సిపాలిటీకి చెందిన శివానగర్కు చెందిన కావ్య ప్రసాద్ భార్యాభర్తలు అని తెలిసింది. మృతులు ప్రసాదు కావ్యలు ఆరు నెలల క్రిందట వివాహం చేసుకున్నట్లు వివరాలు తెలిసి వచ్చాయి ప్రసాదు బద్వేల్ పట్టణంలో మెకానిక్ బైక్ షాపులో మెకానిక్గా పనిచేస్తున్నట్లు తెలిసింది. మృతులు మిగతా 2లో





# టిడిపి పల్లెల్లో వర్క్ షాప్

-కదం తొక్కుతున్న టిడిపి మండల అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు

**చిట్వేలి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాలు పల్లెల్లో జోరు పెరిగింది. గడపగడపకు టిడిపి యాప్, వర్క్ షాప్ మొదలైంది. ఈ నేపథ్యంలో చిట్వేలి మండలంలో ఆ పార్టీకి చెందిన టిడిపిమండల అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు, ఆధ్వర్యంలో పల్లెపల్లెలో ప్రతి గడప కదం తొక్కుతూ జోష్ నింపుతూ కార్యకర్తలకు భరోసా ఇస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథులుగా టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర నాయకుడు ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమానికి హాజరవుతు న్నారు. గత నాలుగు రోజుల నుండి చిట్వేలి మండలంలో తిమ్మాయి గారి పల్లి, నక్కలపల్లి, సి కందులవారిపల్లి, పంచాయతీల్లో మొదలుపెట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, టిడిపి రాష్ట్ర మిగతా 2లో

# భారీ నగదు పట్టివేత

-రూ.2.52 కోట్ల నగదు స్వాధీనం

-బంగారు వ్యాపారుల లావాదేవీల

-వివరాలు వెల్లడించిన సీఐ విశ్వనాథరెడ్డి

**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:**ఎర్రగుంట్ల పోలీసులు గురువారం వాహనాల తనిఖీలో భాగంగా ఎలాంటి పత్రాలు లేని రూ.2.52 కోట్ల నగదు మొత్తాన్ని స్వాధీనం చేసుకోవడం సంచలనంగా మారింది. సీఐ విశ్వనాథరెడ్డి శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ప్రొద్దుటూరు మిగతా 2లో



సూర్య www.suryaa.com
YSR KADAPA / ANNAMAYYA
వైఎస్ఆర్ కడప/అన్నమయ్య



## పులివెందుల లో ఘనంగా జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

**పులివెందుల మేజర్ న్యూస్:** స్థానిక పులివెందుల పూలంగళ్ల కూడలిలో జనసేన పులివెందుల నియోజకవర్గ సమన్వయ మరియు జనసేన యువనాయకుడు హితేష్ మరియు మైనారిటీ నాయకుడు బాబావల్లి ఆధ్వర్యంలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలయింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా జనసేన అనంతపురం జిల్లా అధ్యక్షులు మరియు అహుడా ఛైర్మెన్ ౦.జ.వరుణ్ మరియు రాష్ట్ర కార్యదర్శి తాతమాశెట్టి నాగేంద్ర మరియు కడప జిల్లా నాయకులు జి.వి.రమణగా పాల్గొన్నారు, కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త డా.హరిష్ మాట్లాడుతూ రాష్ట్రము లోనే అత్యధికముగా సభ్యత్వ నమోదు పులివెందుల నుంచే జరగాలని పిలుపునిచ్చారు. జ. వరుణ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసైనికులు పులివెందుల నియోజకవర్గం లో అత్యధికముగా ఉన్నారని, ప్రతి జన సైనికుడు ఒక యోధుడు లా పనిచెయాలని, అత్యధికముగా సభ్యత్వ నమోదు చేపించి పులివెందుల జనసైనికుల సత్తా చాట్టాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిదిలోని అన్ని మండలాల జనసైనికులు పాలుపంచుకున్నారు, ముఖ్య అతిథులుగా ఇడుపులపాయ జయచంద్ర, లక్ష్మణ్, దేవా, మనోజ్, శ్యాం, నాగేంద్ర, సుదీర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మల్లికార్జున, నాగులాగుట్ట పల్లె నాగమల్లయ్య, మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## దొడ్ల డైరీ వద్ద లారీ స్కూటర్ ఢీ భార్యాభర్తలు మృతి..!

**(మొదటి పేజీ తరువాయి)** పని నిమిత్తమై ప్రొద్దుటూరు నుంచి బద్వేల్ కు వస్తుండగా లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే భార్యాభర్తలు ఇరువురు మరణించారు. లారీ వేగంగా స్కూటర్ ఢీకొట్టడంతో బైక్ నుజునుజ్జు అయ్యి లారీటైర్ కింద భాగములో ఇరుక్కొనిపోయి మంటలు చెలరేగాయి అక్కడ ఉన్న స్థానికులు వెంటనే మంటలు ఆర్పివేయడంతో మరోప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే బి మఠం పోలీసులు సంఘటన స్థలానికిచేరుకొని కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

## భారీ నగదు పట్టివేత



**(మొదటి పేజీ తరువాయి)** మండలం గోపవరం గ్రామానికి చెందిన గగ్గటూరి ఇబ్రహీం, బోధనం అమీర్‌బాబు అనే డ్రైవర్లు ముద్దనూరు వైపు నుండి ప్రొద్దుటూరుకు వెళ్లేందుకు స్థానిక పోలీస్‌స్టేషన్ మీదుగా వెళ్లే సమయంలో ఎస్సై నాగమురళితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తున్నారు. రాత్రి 8.50 గంటల సమయంలో ముద్దనూరు వైపు నుండి వస్తున్న ఒక కారు పోలీసులను చూసి వెనుకకు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు చుట్టుముట్టి వాహనాన్ని అడ్డుకున్నారు. అనుమానంతో కారును తనిఖీ చేయగా రూ.2.52 కోట్ల నగదు కనిపించింది. ఆ నగదు మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీరిని విచారించగా ప్రొద్దుటూరుకు చెందిన మీరావల్లి అనే వ్యాపారి గుంతకల్లులోని శంకరా నారాయణ అనే వ్యక్తికి 1.5 కిలోల బంగారాన్ని ఇచ్చి ఉన్నాడు. అందుకు సంబంధించిన నగదు మొత్తాన్ని కారులో తేవడం జరుగుతోందని వెల్లడైంది. ఆ మేరకు నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని వివరించారు. తదుపరి చర్యల నిమిత్తం ఆదాయ పన్ను శాఖ అధికారులకు బదిలీ చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఎస్సై నాగ మురళి ఉన్నారు.

## పులివెందులలో సిబిఐ అధికారులు

**(మొదటి పేజీ తరువాయి)**పిటిషన్ వేసింది. ఈ విషయంపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టాలని సిబిఐ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. నేపథ్యంలో సిబిఐ అధికారులు పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్లో మహేంద్ర యాదవ్ భరత్ కుమార్ యాదవ్ కిరణ్ యాదవ్ అర్జున్ రెడ్డి లకు నోటీసులు జారీ చేశారు. నెల రోజుల్లో ఈ కేసు కు సంబంధించి దర్యాప్తు చేసి కేసుకు సంబంధించిన వివరాలను సుప్రీంకోర్టుకు అందజేస్తామని అన్నారు

## టిడిపి పల్లెల్లో వర్క్ షాప్

**(మొదటి పేజీ తరువాయి)**కార్యనిర్వహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథం నాయుడు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారితో పాటు టిడిపి సీనియర్ నాయకులు పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర్ నాయుడు, పాల్గొన్నారు. వీరితో కలిసి టిడిపి మండల కమిటీ తెలుగుదేశం పార్టీని బలంగా పల్లెల్లో తీసుకువెళ్లేందుకు నూతనంగా వర్క్ షాప్ మొదలు పెట్టారా అన్న విధంగా తయారైంది. ప్రతి పల్లెలోనూ ప్రతి ఇంట్లోనూ నూతన ఉత్సాహం తెలుగుదేశం పార్టీ విధి విధానాలు తెలుపుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ టిడిపి యాప్, వివరాలను ప్రజలకు తెలియజేస్తూ కార్యకర్తలకు భరోసానిస్తూ ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మండల వ్యాప్తంగా ఇరవై ఒక్క గ్రామపంచాయతీ టిడిపి అధ్యక్షులుగా ఏర్పడ్డ వారు వారి పంచాయితీల్లో పార్టీ విధానాల లో సీనియర్ నాయకుల అడుగుజాడల్లో నడుస్తూ ముందుకు వెళుతున్నారు. క్లస్టర్ ఇన్చార్జులు ప్రతి పల్లెలో ప్రత్యేక చొరవ చూపాలన్న సూచనలు టిడిపి వర్క్ షాప్ ద్వారా తెలిపినట్లు సమాచారం. ఇప్పటికే విజయవాడ టిడిపి కేంద్ర కార్యాలయం నుండి శిక్షణ తరగతులు ఇస్తున్న సంగతి మనందరికీ తెలిసిన విషయమే ఈ నేపథ్యంలో ప్రతి పల్లెలోను టిడిపికి సంబంధించిన కార్యకర్తలు నుండి శిక్షణ ఇస్తూ కార్యకర్తలను బలోపేతం చేసుకుంటూ ప్రజల పక్షాన నిలిచేందుకు నాయకులు సమయుత్వం అవ్వాలన్న ఉద్దేశంతో ప్రతి గడప తొక్కుతున్నారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి మండల టిడిపి సీనియర్ నాయకులు కాకర్ల లారీ సుబ్బరాయుడు, బాలు రామానుజుల నాయుడు, వారి సీనియార్టీని ఇప్పటి తరం కార్యకర్తలకు భరోసాగా నిలుస్తూ ముందుకు సాగుతున్నారు. మండల అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి తనదైన శైలిలో అందర్నీ కలుపుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అధ్యక్షులు చెబుతున్నారు. ప్రతి పల్లెలోనూ ఇంత కలయిక రావడంతో టీడీపీ శ్రేణుల్లో మండలంలో జోష్ నింపిందని చెప్పుకోవచ్చు ఇదేవిధంగా ప్రతి మండలంలోని కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలకు అందుబాటులో ఉండే సేవలు అందించాలని వర్క్ షాప్ యొక్క ముఖ్య ఉద్దేశమని కేంద్ర కార్యాలయం నుండి నాయకులకు సూచనలు అందించినట్లు సమాచారం. ఈ కార్యక్రమాల ద్వారా చిట్వేలి మండలంలో టిడిపిలో నూతన ఉత్సాహం నింపేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని నాయకుల సహకారం తీసుకుంటూ ముందుకు వెళుతున్నామని చిట్వేలి మండల టిడిపి అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు, తెలిపారు.

# వైకాపా డ్రామాలను తిప్పికొడదాం

**రాజంపేట,మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమపథంతో దిక్కుతోచకే వైకాపా కుట్ర రాజకీయాలు చేస్తుందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమీక్ష సమావేశాన్ని చమర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి,పరిష్కారానికి కృషి చేయాలని కార్యకర్తల సమస్యలను విస్మరిస్తే సహించే ప్రసక్తే లేదని అధికారుల తీరుపై చమర్తి మండిపడ్డారు. అదేవిధంగా పార్టీ గ్రామస్థాయిలో మరింతగా బలోపేతం చేయాలని,రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలని చమర్తి జగన్ మోహన్ రాజు గారు తెలియజేశారు. అనంతరం ఆయన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మై టిడిపి యాప్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు అద్దేపల్లి ప్రతాప్ రాజు,డాక్టర్ వీరభద్రుడు,ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి,సొసైటీ ఛైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సి.సుధాకర్,రాష్ట్ర కార్యదర్శి ఇడుమడకల కుమార్,పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు,ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి మంద శ్రీనివాసులు,మండల పార్టీ అధ్యక్షులు భానుగోపాల్ రాజు,రాజశేఖర్ యాదవ్,రవికుమార్ నాయుడు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు నాగముని రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు,మండల ప్రధాన కార్యదర్శి జీ.వీ సుబ్బరాజు, క్లస్టర్ ఇంచార్జులు దగ్గుబాటి వెంకటేశ్వర్లు నాయుడు,సుండుపల్లె శివరామ్ నాయుడు,కొల్లి రెడ్డి నాయుడు, తెలుగుదేశం పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కె కరీమ్, గ్రామ అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కన్నీరు పెట్టిస్తున్న కేపీ ఉల్లి

**(మొదటి పేజీ తరువాయి)** నుండి చెన్నై పోర్టు ద్వారా సింగపూర్, మలేషియా, హాంగ్కాంగ్ వంటి దేశాలకు ఈ ఉల్లి ఎగుమతి అవుతుంది. అయితే, ఎగుమతి విధానాల్లో మార్పులు లేదా అంతర్జాతీయ మార్కెట్‌లో ఏర్పడిన అస్థిరత నేరుగా స్థానిక రైతుపై ప్రభావం చూపుతోంది.లక్షలాది రూపాయలు అప్పులు తెచ్చి పంట వేశాం. తీరా కోతకు వచ్చేసరికి ధరను దారుణంగా తగ్గించడమే కాకుండా, బస్తా బరువు పెంచి మమ్మల్ని నిలువునా ముంచుతున్నారు అని రైతన్నలు వాపుతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మద్దతు ధర కల్పించాలిc అని స్థానిక రైతులు కోరుతున్నారు. ఇప్పటికీ దువ్వూరు మండలంలో మదిరెపల్లె, బాలాయపల్లె, నీలాపురం, దాసరిపల్లె, మూడిండ్లపల్లె తదితర గ్రామాల్లో పంట నూర్పుళ్లు కొనసాగుతున్నది. ప్రభుత్వం మరియు మార్కెటింగ్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, దళారుల ఆగడాలను అరికట్టాలని మరియు



మైదుకూరు నియోజకవర్గం ఉల్లి రైతును ఆదుకోవాలని సర్వత్రా డిమాండ్ వినిపిస్తోంది.



## సాగునీటి ప్రాజెక్టులపై సిఎం వ్యాఖ్యలు హాస్యాస్పదం

### - మాజీ ఎంపీ తులసిరెడ్డి

**వేంపల్లె మేజర్ న్యూస్:**సాగునీటి ప్రాజెక్టులు తమ హయాంలోనే నిర్మితమైనట్లు ఏపి సిఎం చంద్రబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదం, అవాస్తవం అని మాజీ ఎంపీ, కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నేత తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా పిలువబడేందుకు ప్రధాన కారణం శ్రీశైలం, నాగార్జునసాగర్, ప్రకాశం, ధవళేశ్వరం బ్యారేజ్ లని, ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో నిర్మితమైనట్లు తులసిరెడ్డి వెలిబుచ్చారు. ప్రకాశం బ్యారేజ్ 1954, ధవళేశ్వరం 1970, నాగార్జునసాగర్ 1967, శ్రీశైలం ప్రాజెక్టులు 1981 పూర్తేతే.. వీటిని తమ టిడిపి, ఎన్డీఏ హయాంలో నిర్మించామని సిఎం చంద్రబాబు చెప్పడం విడ్డూరమన్నారు. ఆ ప్రాజెక్ట్ లు పూర్తి అయిన సమయానికి అప్పటికి తెలుగుదేశం పార్టీ పుట్టలేదన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే అసెంబ్లీ సాక్షిగా పచ్చి అబద్ధాలు చెప్పడం దురదృష్టకరమని, అబద్ధాలు చెప్పడం మాని సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించి నిర్దిష్ట కాల వ్యవధిలో మిగతా సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని తులసిరెడ్డి హితవు పలికారు.

## స్వచ్ఛతా పక్షోత్సవాలు



పులివెందుల మేజర్ న్యూస్: వేముల మండలం తుమ్మలపల్లిలోని ఫిబ్రవరి 16 నుండి 28 వరకు UCIL, నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 27న UCIL, తుమ్మలపల్లి చుట్టుపక్కల ఉన్న విద్యాలయాల్లో "ప్లాస్టిక్ వద్దు – పర్యావరణం ముద్దు" అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ప్లాస్టిక్ వల్ల జరిగే నష్టాలను వివరించి, ప్రతి విద్యార్థికి స్టీల్ వాటర్ బాటిళ్లను పంచారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో స్వచ్ఛత – పరిశుభ్రత గురించి వివరిస్తూ, ప్రతి అంగన్వాడీ కేంద్రానికి మరియు పాఠశాలకి స్వచ్ఛత కిట్లు పంపిణీ చేశారు. UCIL, GM శ్రసుమన్ సర్కార్ అదేశాలతో ఈ కార్యక్రమంలో రాజు. ఇ-చీఫ్ సూపరింటెండెంట్ (మెకానికల్), మునీర్ అహ్మద్ – సూపరింటెండెంట్ (ఎలక్ట్రికల్), ఎన్.వి.రాజేష్–సూపరింటెండెంట్ (మెకానికల్), గణేష్ శంకర్–అడిషనల్ సూపరింటెండెంట్ (ఎలక్ట్రికల్), బి. తారకేశ్వర రావు–డిప్యూటీ మేనేజర్ (పర్సనల్), ఓ. వాసు దేవా రెడ్డి–G F M (మైన్స్), జి. కిషోర్–హెల్పర్–బి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, UCIL అధికారులు, అంగన్వాడీ టీచర్లు మరియు ఇతరులు చురుకుగా పాల్గొన్నారు.

## రేపు ఒంటిమిట్టలో ఉచిత మెగా వైద్య శిబిరం

-శ్రీ శ్రీనివాస హాస్పిటల్ డైరెక్టర్ డా.అంపాబత్తిని గౌరి



కడప టౌన్,మేజర్ న్యూస్ : ఒంటిమిట్టలోని కేర్ హాస్పిటల్‌లో మార్చి 1న శ్రీ శ్రీనివాస హాస్పిటల్ ఆధ్వర్యంలో "ఉచిత మెగా వైద్య శిబిరం" నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ డైరెక్టర్, ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ అంపాబత్తిని గౌరి తెలిపారు. శుక్రవారం శ్రీ శ్రీనివాస హాస్పిటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుందని చెప్పారు. శిబిరంలో బి.పి. షుగర్, ఈసీజీ తదితర వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. గుండె, కిడ్నీ, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి ఉచితంగా ఓ.పి. చూడబడుతుందన్నారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా ఇవ్వబడతాయన్నారు. తనతో పాటు ప్రముఖ కిడ్నీ వ్యాధుల నిపుణులు డాక్టర్ బైన శ్రీనివాస రావు ఈ శిబిరానికి విచ్చేసే వారిని ఉచితంగా పరీక్షించి తగు వైద్య సలహాలు,సూచనలు అందిస్తారని తెలిపారు. సామాజిక సేవా దృక్పథంతో జిల్లా వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలను తాము నిర్వహిస్తున్నట్లు వివరించారు. సామాన్య,మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని చేరువ చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత చికిత్సలు అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ఒంటిమిట్ట మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మనవి చేశారు. పేర్ల నమోదు కొరకు 9505046850 అనే నెంబర్‌ను సంప్రదించాలని వారు కోరారు

## విస్తృత వాహనాలు తనిఖీలు చేపట్టిన ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి

సిద్దవటం మేజర్ న్యూస్: కొండ సంపద తరలిపోకుండా విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు మండల కేంద్రమైన సిద్దవటం గ్రామ శివారులోని ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద శుక్రవారం రాత్రి ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కడప డీఎఫ్ఓ ప్రణీత్ కుమార్ ఆదేశాలతో కొండ సంపద తరలిపోకుండా ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని అట్లూరు, సిద్దవటం, ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు చేపట్టామని ఎర్రచందనం అక్రమ రవాణా పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



చిట్వేలి,మేజర్ న్యూస్:తిరుపతి జిల్లాచిట్వేలి, మండల కేంద్రంలోని పాత చిట్వేలి, కోటలో వెలసిన భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి, ఆలయంలో శుక్రవారం, ప్రత్యేక పూజలు నిర్వహించారు, స్వామివారికి అమ్మవారికి పంచామృతాభిషేకాలతో కంకర్యాలు నిర్వహించారు. ఉభయ దాతలుగా హైదరాబాదుకు చెందిన భక్తులు ఈ కార్యక్రమాన్ని చేయించారు. ఆలయ ప్రధాన అర్చకులు మృత్యుంజయ, అమ్మవారి అభిషేకానంతరం ప్రత్యేక అలంకారంలో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాల వినియోగాన్ని అందజేశారు.

## జేసి అధ్యక్షులు ఆలపర్తిని ఘనంగా సత్కారించిన ఎన్జిఓ అధ్యక్ష, కార్యదర్శులు

రాజంపేట రూరల్, మేజర్ న్యూస్: రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో జేఏసీ కమిటీల ఏర్పాటులో భాగంగా జిల్లా జేఏసీని ఏర్పాటు చేసి జిల్లా ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షులుగా బలపనూరు శ్రీనివాసులును జేఏసీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు శుక్రవారం మొట్టమొదటిసారిగా జేఏసీ అధ్యక్షులు బాధ్యతలు తీసుకున్నక మొట్టమొదటిసారిగా రాజంపేటకు ఎన్జిఓ అసోసియేషన్ కార్యాలయానికి విచ్చేసిన శుభసందర్భంగా అధ్యక్షులు శ్రీనివాసులును ఎన్జిఓ అధ్యక్ష,కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయుల అలపర్తి విద్యాసాగర్ , జేఏసీ అధ్యక్షులు ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డివి రమణ ఆధ్వర్యంలో రాయితీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వంతో సామరస్యంగా పరిష్కరించుకునేందుకు కృషి చేస్తామన్నారు. ఐ ఆర్, జిపిఎఫ్, సరెండర్ లీవ్ ల బకాయిలను రాష్ట్ర జేఏసీ అధ్యక్షుల వాగ్దానం మేరకు నెరవేరుతాయన్నారు. ముఖ్యమంత్రిని ఒప్పించి 12వ పిఆర్సీ 30% ఇప్పించడానికి రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు కృషి చేస్తున్నారన్నారు. ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షులయం.వరదయ్య కార్యదర్శి, విజయ్ కృష్ణ, సారథ్యంలో సాధించుకుంటామన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బి. శ్రీనివాసరాజు,జిల్లా రైల్వే కోడూరు అధ్యక్షుడు పి.ఓబులేశు, సంయుక్త కార్యదర్శి పద్మనాభరావు,తాలూకా అసోసియేట్ అధ్యక్షులు, ఎన్ హరిప్రసాద్ బాబు,వైస్ ప్రెసిడెంట్ కెబిటివి నాయుడు, సంయుక్త కార్యదర్శి టి.వెంకటసుబ్బయ్య, బి.మణి తదితరులు పాల్గొన్నారు.




## చిన్న కూడాలలో శనగ కొనుగోలు కేంద్రం పరిశీలన

-మండల వ్యవసాయ అధికారి రమేష్



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండల పరిధిలోని శనగలు కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి రమేష్ పరిశీలించారు. ప్రభుత్వం కనీస మద్దతు ధర రూ 5875 క్వింటాలుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలియజేశారు. మండలంలో ప్రస్తుత రబీ సీజన్లో సుమారుగా 3400 ఎకరాలు శనగ పంట సాగు చేశారని, రైతులు తాము సాగు చేసిన పంటను ఈ క్రాప్ బుకింగ్ తప్పకుండా సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో ఈ కేవైసీ చేయించుకుని, ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణంలో అయినటువంటి తేమ శాతం – 14, ఇతర వ్యర్థ పదార్థాలు–1 శాతం, దెబ్బతిన్న గింజలు– 3 శాతం, పాక్షికంగా దెబ్బతిన్న గింజలు– 4శాతం, రంగు మారిన విరిగిన గింజలు – 2శాతం, పూర్తిగా తయారుకాని గింజలు 6శాతం,పురుగుపట్టిన గింజలు – 4శాతం సరిచూసుకొని తమ గోనెసంచుల్లో మరియు తమ సొంత ట్రాన్స్పోర్ట్ తో డీ.సీ.ఎం.ఎస్ లింగాల పరిధిలోని చిన్న కూడాల టీ.టీ.డి కళ్యాణ మండపం పక్కన గల గోడౌన్ కేంద్రానికి తీసుకొని వచ్చిన ఎడల మార్కెట్ అధికారులు నాణ్యత ప్రమాణాలు చేసుకుని రైతు వద్ద నుండి కొనుగోలు చేస్తారు. రైతులు పైన చెప్పిన అంశాలు పాటించి తమ యొక్క ఆధార్ లింకు చేసిన బ్యాంక్ ఖాతాని కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకు రావాల్సిందిగా తెలియజేశారు. కావున రైతులు దళారుల వద్ద మోసపోకుండా ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించు కోవాల్సిందిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఇన్చార్జ్ సారెడ్డి గంగాధర్ రెడ్డి, మండల రైతులు పాల్గొన్నారు.

## నేడు కలసపాడులో "స్వచ్ఛరథం" వాహనం ప్రారంభం ఎంపీడీఓ

కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలంలో నేడు శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్వచ్ఛ రథం" వాహనాన్ని ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో మహబూబ్ బీ తెలిపారు. ఈ వాహనం యొక్క ముఖ్య ఉద్దేశం తమ ఇళ్లలో ఉన్న పాత వస్తువులను సేకరించి అందుకు సమానమైన విలువగల నిత్యవసర వస్తువులను అందజేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. కావున ప్రజలంతా ఈ స్వచ్ఛ రథం కార్యక్రమానికి సంపూర్ణ సహకారం అందజేసి చెత్త నుండి సంపద పొంది మన గ్రామ పరిశుభ్రతను కాపాడుకుందామని ఆమె పిలుపునిచ్చారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండల అధ్యక్షులు, సర్పంచ్, ఎంపీటీసీ తదితర ప్రజాప్రతినిధులు హాజరుకావాలని వారు తెలిపారు.




### CHANGE OF NAME

I, SYED AZMATHULLAH, S/o. SYED YASEEN PEERA, (Old Name) residing at # 3/1310-Up, Co-Operative Colony, Kadapa, YSR Kadapa District, A.P-516001 have changed my name to SYED AZAM THULLA, S/o. SYED YASEEN PEERAN, (New Name).

### CHANGE OF SURNAME

I, SHARAB PAVITHRA (Old Name), W/o. KURUKUNDA RAMA KRISHNA, residing at D.No. 39/431-1-1-1, Road No. 10, Omshanthi Nagar, Vivekananda Nagar, Kadapa, YSR Kadapa District hereby declare that I have changed my surname as KURUKUNDA PAVITHRA (New Name)

### CHANGE OF SURNAME

I. SAHIK SHANAWAZ BASHA (Old Name), S/o. SHAIK ABDUL GANI, residing at D.No. 7-1552, B.D. Colony, Kalikiri(M), Annamayya District, A.P-517234 hereby declare that I have changed my surname as SHAIK SHANAWAZ BASHA (New Name)

# లో వోల్టేజ్ విద్యుత్ సమస్యను పరిష్కరించాలంటే వినతి

- స్పందించిన టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి
- వెనువెంటనే నూతన ట్రాన్స్ ఫారం ఏర్పాటు చేసిన విద్యుత్ అధికారులు



**బద్వేల్ మేజర్ న్యూస్ :** నేడు బద్వేల్ మున్సిపాలిటీ శివానగర్‌లో లో ఓల్డ్ ఏజ్ సమస్యల వల్ల శివానగర్ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డికి తెలపగా వెంటనే ఆయన స్పందించి సంబంధిత విద్యుత్ అధికారులతో లో వోల్టేజ్ సమస్య రావడానికి గల కారణాలను విద్యుత్ అధికారులను వివరణ కోరగా అక్కడ ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తో లవ్ వోల్టేజ్ వల్ల ఇబ్బందులు గురవుతున్నారు సరియైన విద్యుత్ ను అందించలేకపోతున్నాము అని టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి కి తెలపగా మరియొక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని అధికారులు వివరించగా వెంటనే ఉన్నతాధికారులతో చర్చించిఅదనంగా ట్రాన్స్‌ఫార్మర్ ను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులకు తెలుపగా వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయడంతో వారి ఆదేశాల మేరకు నూతనముగా ట్రాన్స్‌ఫార్మర్ ను ఏర్పాటు చేశారరు . కాలనీవాసుల ఆహ్వానం మేరకు నూతనముగా నిర్మించిన ట్రాన్స్‌ఫార్మర్‌ను శుక్రవారం టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వలన ఇబ్బందులకు కాలనీ వాసులు గురవుతున్నారని తెలిపిన వెంటనే విద్యుత్ సమస్యను పరిష్కరించినందుకువిద్యుత్ అధికారులను అభినందిచారు.నూతనముగా ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్ వల్ల కాలనీ ప్రజలు లో వోల్టేజి సమస్యలు పరిష్కారం అయినట్టే ఆయన తెలిపారు. రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, స్థానిక ప్రజలకు విద్యుత్ అంతరాయం కలగకుండా, లో-వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా ఈ ముందస్తు చర్యలు చేపట్టాముఅని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన అనంతరం, స్థానిక సమస్యలపై ప్రజలతోముచ్చటించడం జరిగింది. నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనే మన కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో బద్వేల్ మున్సిపాలిటీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన పాలకొండు రాజశేఖర్ రెడ్డి

**అట్లూరు, మేజర్ న్యూస్:** అట్లూరు మండల ఎస్సై నాగ కీర్తన ను శుక్రవారం అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా పూల బొకే అందజేసి శాలువా కప్పి స్వీట్ బాక్స్ అందజేశారు అనంతరం మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఎస్సైనుకోరారు ఈ కార్యక్రమంలో కొల్లు సుబ్బారెడ్డి, జెసిబి సుబ్బారెడ్డి, పోతిరెడ్డి కృష్ణారెడ్డి, పరశురాముడు, వెంకటరమణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ





**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల నియోజకవర్గంలోని 52 ప్రభుత్వ పాఠశాలల్లో 2,378 మంది విద్యార్థులకు శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి పదో తరగతి విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సంస్కరణల స్ఫూర్తితో ముందడుగు వేస్తున్నామని ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డిసతీమణి ఉమాదేవి అన్నారు.విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులలోఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు పులివెందుల నియోజకవర్గంలో ఒక విశిష్ట కార్యక్రమం నిర్వహించబడింది. గౌరవ శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా, వారి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి పులివెందుల మున్సిపాలిటీ, నల్లపురెడ్డి పల్లె వేముల మరియు తొండూరు మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భూమిరెడ్డి ఉమాదేవి మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో సమూలమార్పులుతీసుకువచ్చారనిఆమె కొనియాడారు. ముఖ్యంగా "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం" ద్వారా ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందించడమే కాకుండా, సెంట్రల్ కిచెన్స్ వంటి ఆధునిక వసతులతో పాఠశాలల రూపురేఖలను మారుస్తున్నారని తెలిపారు. ప్రతి నిరుపేద విద్యార్థి ఉన్నత చదువులు చదవాలన్నదే నారాలోకేష్ అంతిమ లక్ష్యమని ఆమె గుర్తుచేశారు.ప్రోత్సాహక బహుమతుల విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంచేందుకు శ్రీమతి ఉమాదేవి ఒక కీలక ప్రకటన చేశారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో నియోజకవర్గంలోని 52 పాఠశాలల నుంచి ఉత్తమ ఫలితాలు సాధించి, మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు 10,000 నగదు బహుమతిని అందజేస్తామని ప్రకటించారు."విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలి. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని పులివెందుల పేరును నిలబెట్టాలి." అని ఆమె ఆకాంక్షించారు.మాజీ కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జా మైసూర రెడ్డి వేముల మరియు తొండూరు మండలాల ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమ్మ శివ శంకర్ , తాళ్లపల్లి వెంకటేశ్వర రెడ్డి , సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** విద్యార్థిని విద్యార్థులు తమ భవిష్యత్తు క్రమశిక్షణతో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకొని క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదగాలని కడప టూ టౌన్ సి.ఐ జి.ప్రసాద రావు తెలిపారు. కడప జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలమేరకు విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీస్ అధికారులు అవగాహనకార్యక్రమాలునిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కడప టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని.. మునిసిపల్ హై స్కూల్(మెయిన్)లో సి.ఐ జి.ప్రసాద్ రావు ఆధ్వర్యంలో విద్యార్థుల కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలని సి.ఐ కోరారు.తల్లిదండ్రుల ఆశల్ని, ఆశయాలను నెర వేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలనిసిఐప్రసాద్‌రావు సూచించారు. అవగాహన కార్యక్రమం లో పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ - 100, రహదారి భద్రత, గుడ్ టచ్ ,బ్యాడ్ టచ్, సోషల్ మీడియా,సైబర్‌నేరాలపట్లతీసుకోవాల్సిన జాగ్రత్తలను టూ టౌన్ సి.ఐ ప్రసాద్ రావు తెలియజేశారు.



# విజయవాడ నుండి ప్రొద్దుటూరు మీదుగా బెంగళూరుకు రైలు నడపాలి



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్ :** విజయవాడ నుండి ప్రొద్దుటూరు మీదుగా బెంగళూరుకు ప్రతిరోజూ రైలు నడపాలని ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ కార్యాలయమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసి విన్నవించారు. విజయవాడ టు బెంగళూరుకు వయా నంద్యాల, ప్రొద్దుటూరు, గుత్తి, అనంతపురం మీదుగా కొత్త రైలును నడపాలని వినతి పత్రం అందజేశారు. ఇందుకు సిఎం సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతము మచిలీపట్నం నుంచి ధర్మవరం వరకు నడుస్తున్న రైలును బెంగుళూరుకి పొడిగించ కుండా కొత్త రైలుని వెయ్యాలని కోరారు. పొడిగిస్తే సీట్లు దొరకవని అన్నారు. ఈకొత్త రైలు వల్ల కడప బెంగుళూరు కొత్త రైల్వే ట్రాక్ లేక పోయినా ప్రస్తుతము నంద్యాల నుండి ప్రొద్దుటూరు, తాడిపత్రి, గుత్తి, అనంతపూర్, ధర్మవరం ట్రాకు మీదుగా బెంగులూరికి రైలును వెంటనే నడుపవచ్చున్నారు. దీనివల్ల కడప, నంద్యాల, కర్నూలు, సత్యసాయి, అనంతపూర్ జిల్లాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు.

# ఆటోమిషిన్ అత్యధునిక పరికరంపై రైతులకు అవగాహన



**పెద్దతిప్ప సముద్రం, మేజర్‌న్యూస్ :** పెద్దతిప్ప సముద్రం మండలం బూర్లపల్లి గ్రామంలో స్థానిక ఆర్.ఎస్. కె. నందు శుక్రవారం రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా సూక్ష్మ నీటిసాగు అధికారిణి శ్రీమతి వై .లక్ష్మీప్రసన్న ,ఏపీఎంఐపీ , సమావేశంలో ఆమె రైతులకు ఆటోమిషన్ అత్యధునికా పరి కరం పై తగు సూచనలు ఇచ్చి అవగాహన కల్పించారు. ఆటోమిషన్ ఆధ్యాధునిక సూక్ష్మ సేద్య విధాన్నిరాయితీపై అమలుచేస్తుందనీ రైతులుఈఅవకాశాన్నీ సద్వినియోగం చేసుకుని మొబైల్ ద్వారా ఇంటి నుండే పంటలకు అవసరమైన నీటి పంటలకు అందిస్తూ, సాగు ఖర్చులు తగ్గించుకునీ లాభ సాటి వ్యవసాయం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాస్తా కంపెనీ ప్రతినిధి పిటియం మరియు ములకలచెరువు రైతులు హార్టికల్చర్ ఆదికారి ఏపీఎంఐపీ సిబ్బండి ,కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోశుక్రవారం కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఉత్తర్వుల మేరకు డి.ఎస్.పి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో రిమ్స్ పరిధిలోని శ్రీరామ్ నగర్, వికలాంగుల కాలనీలలో తెల్లవారుజామున కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. రిమ్స్ పోలీస్ స్టేషన్ సి.ఐ రామకృష్ణా రెడ్డి, ఎస్.ఐ చంద్ర మోహన్, సిబ్బందితో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించి సరైన పత్రాలు లేని ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. కాలనీ వాసులకు సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కల్పించారు. మహిళా భద్రత పై, మహిళాచట్టాలపైఅవగాహనకల్పించారు.కాలనీలోఅనుమానాస్పద వ్యకులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.



# జీవితంలో నేర్చుకోవడం ఓ ““నిరంతర ప్రక్రియ“ కావాలి




### వైస్ ఛాన్సలర్ ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్..

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్** : నేర్చుకోవడం జీవితంలో నిరంతర ప్రక్రియగా మార్చుకోవాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు.యోగి వేమన విశ్వవిద్యాలయంలోని అన్నమాచార్య సమావేశ మందిరంలో శుక్రవారం జాబ్ మేళా ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, వై వి యు ప్లేస్మెంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ ఉపకుల పతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ జాబ్ మేళాను ప్రారంభించి మాట్లాడుతూ విశ్వవిద్యాలయం, ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంపెనీలలో ప్రారంభ వేతనం గురించి ఆలోచించవద్దని శ్రమించే తత్వం ఉంటే తక్కువ కాలంలోనే పైకి ఎదుగుతారన్నారు. నేర్చుకోవడం అనే ప్రక్రియను ఆపవద్దని, బ్రెయిన్ కు రెస్ట్ ఇవ్వ వద్దన్నారు. మెంటల్ ఎబిలిటీ, డాటా ఇంటర్ప్రిటేషన్, రీజనింగ్ వంటి నైపుణ్యాలను నేర్చుకోవాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్ కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్యాంపస్ ఇంటర్వ్యూలలో జాబు రాకపోయినా నిరుత్సాహ పడకుండా ప్రయత్నిస్తే మరింత ఉన్నతమైన స్థానాలు లభిస్తాయన్నారు. కంపెనీల ఇంటర్వ్యూలు జరిగేటప్పుడు నిపుణులు ఇచ్చిన సూచనలనుపాటించాలన్నారు. జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ఎ. సురేష్ కుమార్ మాట్లాడుతూ యువతి యువకులు ఉద్యోగార్థులను చేయాలనే సత్సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం, స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో జాబ్ మేళాలు నిర్వహి స్తోందన్నారు.ప్రభుత్వంకల్పిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. విశ్వవిద్యాలయ ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ భారతి మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ఉపకులపతిప్రత్యేక శ్రద్ధతో క్యాంపస్ రిక్రూట్మెంట్, జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విశ్వ విద్యాలయం అలానే జిల్లాలోని అర్హత గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ డాక్టర్ కె. లలిత పలు సూచనలు చేశారు. ప్లేస్మెంట్ సెల్ సభ్యులు హరినాథ్ రెడ్డి అతిథులను వేదిక మీదికి ఆహ్వానించారు. అర్హత కలిగిన 332 మంది అభ్యర్థులు హాజరు కాగా వారిలో 57 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. వివిధ సంస్థల మానవ వనరుల ప్రతినిధులుఅడవి రాముడు(హెటెరో ల్యాబ్స్), అర్షద్ (ఆక్సిస్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంకులు) ,రామాంజనేయులు (జోయాలుక్కాస్ ), దార్ధీ (ట్రీ ఓవిజన్),జయంత్ (భారత్‌బయోటెక్), విశ్వవిద్యాలయ ప్లేస్ మెంట్ సెల్ సభ్యులు పి రాజశేఖర్, సి శ్వేత, మురళీధర్ రెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్యానికి భరోసా - మన ఎన్డీయే ప్రభుత్వ నిబద్ధత




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక నెహ్రూ రోడ్డు లోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గానికి సంబంధించిన 53 మంది లబ్ధిదారులకు 54.81 లక్షల రూపాయల 24 వ విడత ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అర్హతే ప్రామాణికంగా, కులమతాలకు, రాజకీయాలకు తావు లేకుండా అర్హులైన ప్రతి పేదవాడిని ఆదుకోవడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమన్నారు. ఆపదలో ఉన్న వారికి అండగా, కష్టాల్లో ఉన్న ప్రతి పేదవాడికి అండగా ఉంటూ, వారికి భరోసా కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి, టిడిపి పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, టిఎన్టీయుసి జిల్లా అధ్యక్షులు చింత కుంట కుటుబుద్దీన్ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మారుతి ప్రసాద్ రెడ్డి, మాజీమార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మన్‌మల్లిఖార్జున,మాజీ కౌన్సిలర్లు సూర్యనారాయణ రెడ్డి, తలారి పుల్లయ్య, సోమా బాలయ్య, గంజికుంట ఆంజనేయులు, టిడిపి పట్టణ కార్యదర్శి రాజా, సాన శివనాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నిత్య పూజ స్వామి ప్రసాదం అందజేత



■ ఎండోమెంట్ ఇంచార్జ్ ఈవో శ్రీధర్ ■ ఆలయ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్

**సిద్ధవటం మేజర్‌న్యూస్** : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిత్య పూజేశ్వరుని కోనలో అధికారులు సమిష్టి కృషితో శివ భక్తులకు ఎలాంటి సమస్యలు లేకుండా ఉత్సవాలు విజయవంతం చేశారని ఎండోమెంట్ ఇంచార్జ్ ఈవో శ్రీధర్ తెలిపారు మండల కేంద్రమైన సిద్దవటంలో ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు దృశ్యా ఫిబ్రవరి 15 న నిత్య పూజ కోనలో భక్తులకు శివ దర్శనం కలిగే విధంగా అధికారులు అందరూ సమిష్టి కృషితో విజయ వంతం చేశారని తెలిపారు మండల తాసిల్దార్ ఆకుల తిరుమల బాబు, ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ రాజు, సిద్ధవటం ఎస్సై పోకల హారిక, ఫారెస్ట్ రేంజర్ కళావతి, నంద లూరు ఎస్సై మల్లికార్జున్ రెడ్డి , ఒంటిమిట్ట ఎస్సై శ్రీనివాసులు, తదితర అధికారులకు ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందించామని తెలిపారు ఆలయ పాలకవర్గ చైర్మన్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిత్య పూజ కోనలో శివ దర్శనానికి వచ్చిన భక్తులకు అధికారులు చేసిన కృషి అభినందనీయమని ఉత్సవాల్లో పాల్గొన్న ప్రతి అధికారికి ప్రతి ప్రభుత్వ ఉద్యోగికినిత్య పూజశ్వరుని అనుగ్రహం ఉండాలని చైర్మన్ రాజేంద్రప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది చంద్ర పాల్గొన్నారు.



# పేదలకు ప్రైవేటు పాఠశాలలో ఒకటవ తరగతి ఉచిత ప్రవేశాలకు దరఖాస్తు..

### మండల విద్యాశాఖ అధికారుల వెల్లడి...



**రాజంపేట మేజర్‌న్యూస్:** అన్ని ప్రైవేటు పాఠశాలలో 2026-27 సంవత్సరానికి గాను 2009 ప్రకారం ఒకటవ తరగతిలో ఉచితంగా చేరెందుకు ప్రవేశాలకు ఫిబ్రవరి 20 నుంచి ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నారని రాజంపేట మండల విద్యాశాఖ అధికారులు రఘునాథరాజు, డి. సుబ్బ రాయుడుతెలిపారు. ఈమేరకు వారు రాజంపేట మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం ఇందుకు సంబంధించిన ప్రచార పత్రాలను విడుదల చేసి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు తమ పరిధిలోని గ్రామ సచివాలయంలో కానీ, మీ సేవలో గాని, ఆన్లైన్ సెంటర్ లో గానీ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ జిలానీ, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పాలనలోనే పేద ప్రజలకు న్యాయం..



### అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్

**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు మండలానికి సంబంధించిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను మదనపల్లిలోని రాజంపేట పార్లమెంట్ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు ,మండల కన్వీనర్ పాలగిరి సిద్ద లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం చెందిన పలువురు అనారోగ్యానికి గురవడంతో వారి కుటుంబ సభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి నారా చంద్ర బాబు నాయుడు కుటుంబంలో పెద్ద కొడుకుగా ఆదుకుంటాననిమాట ఇచ్చిన ప్రకారం తంబళ్లపల్లె నియోజకవర్గంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సీఎం రిలీఫ్ చెక్కులు ఆసుపత్రి ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేశారని తెలిపారు.లబ్ధిదారులు పఠాన్ ఆరిఫుల్లా, ములకలచెరువు, కప్పలి మంగమ్మ, కదిరి నాథునికోట ,గుత్తికొండ రామాంజులు, చౌడ సముద్రం, బి.రమణమ్మ,వెంకటరమణ, షేక్ షతాజ్,సోంపల్లి, ఎం. యశోదమ్మ, కాల్వపల్లి,ఎం.మద్దిరెడ్డి ,వేపూరి కోట,షేక్ నజీర్ సాబ్ ,టి.మధుకర్,. అఖిల ,ఎం.యశోదమ్మ బి.లక్ష్మీదేవమ్మ ,గుత్తా సుదర్శన్ నాయుడు, చౌడసముద్రం,ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి మౌలా గుత్తా సుధాకర్ నాయుడు, సుధాకర్ నాయుడు, సోమశేఖర్, గొడ్డుమారి రవి మరియు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్షేత్ర పర్యటనలో వైవియూ ఫైన్ ఆర్ట్స్ విద్యార్థులు

**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్** : యోగి వేమన యూనివర్సిటీ లలిత కళా విభాగం విద్యార్థులు పుష్పగిరి దేవాలయ సమూహాల క్షేత్ర పర్యటన కు వెళ్లారు. ఆ శాఖాధిపతి డాక్టర్ కోట మృత్యుంజయ రావు నేతృత్వంలో వారు సందర్శించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఫైన్ ఆర్ట్స్ కోర్స్‌లో భాగంగా దేవాలయాల వాస్తుశాస్త్రం, శిల్ప సౌందర్యాన్ని, ఆలయ నిర్మాణ శైలితో బాటు శిల్పకళా రీతులను విద్యార్థులు తెలుసుకుని చిత్రీకరిస్తారన్నారు. చోళరాజుల కాలం నుంచి విజయనగర శిల్పకళా వైభవం వరకు వచ్చిన శైలిలో మార్పులను విద్యార్థులకు అవగాహన కల్పించారు. మన సంస్కృతి మూలాలను తెలుసుకోవాల్సిన అవసరం ఈ దేశంలో ప్రతి విద్యార్థులకు ఉందని అప్పుడే దేశ వారసత్వ సంపద పరిరక్షణ పట్ల ఆసక్తి పెరుగు తుందన్నారు. అనంతరం విద్యార్థులు వారి కుంచెలకు పని చెప్పారు. ఈ కార్యక్రమంలో 35 మంది విద్యార్థులు, విభాగం అధ్యాపకులు సి.హెచ్ వెంకటేష్, బి. చినరాయుడు, బి. ఈరప్ప, ఎం. వాసవి.లు పాల్గొన్నారు.



# హిందూ ధార్మిక సంప్రదాయాల పరిరక్షణకే నూతన ఆలయాలు

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** హిందూ ధార్మిక సం ప్రదాయాల పరిరక్షణకు, గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని బలోపేతం చేయడానికి గ్రామీణ ప్రాంతాలలో నూతన ఆలయాలకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలుప్రశంసనీయమని రాయచోటి నియోజక వర్గం టీడీపీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారుశుక్రవారం సంబేపల్లి మండలం పిఎన్ కాలనీ గ్రామ లోని శంకరాపురం, దాసరివాండ్లపల్లి లేఔట్లలో నూతనంగా నిర్మించనున్న రామాలయాల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో మొత్తం 39 నూతన ఆలయాల నిర్మాణానికి ప్రభుత్వం టీటీడీ శ్రీవాణి ట్రస్టు ద్వారా రూ.6.7 కోట్ల నిధులను మంజూరు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి హిందూ ధర్మంపై ఉన్న నిబద్ధతే ఇందుకు నిదర్శనం అన్నారు. శంకరాపురం, దాసరివాండ్లపల్లి లేఔట్లలో నిర్మిం చనున్న రామాలయాలకు ప్రభుత్వం రూ.40 లక్షల నిధులు కేటాయించడం హర్షణీయమన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో సానుకూలమార్పులుతీసుకొస్తున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గోపాల్, గిడ్డయ్య మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మట్లి శ్రీనివాసులునాయుడు,మైనార్టీనాయకులు ముసాఫ్, టిడిపి నాయకులు కొండమర్ల రామచంద్ర, పి సుబ్బారెడ్డి, శివారెడ్డి, రామాంజులు,వెంకటేశు పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నూతన రామాలయానికి భూమి పూజ చేస్తున్న లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

# ఇంటి పన్నులు చెల్లించండి

– పంచాయతీ అభివృద్ధికి తోడ్పడని – ఎంపీడీవో సుబ్బారెడ్డి



**దువ్వూరు మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఇంటి పనులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పడండి అని మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన దువ్వూరు గ్రామపంచాయతీలో ఇంటి పన్నులు వసూలు చేస్తున్న పంచాయతీ కార్యదర్శులతొ కలసిగ్రామంలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇంటి యజమానులు ప్రతి ఒక్కరు తమ ఇంటికి పన్నులు చెల్లించి రసీదు పొందవలెనని ఆయన సూచించారు. ఇంటికి పన్నులుచెల్లించిపంచాయతీఅభివృద్ధికితోడ్పడని తెలిపారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు గ్రామ సర్పంచ్ దండు చెన్నా రాయుడు , దువ్వూరు 2 పంచాయతీ డెవలప్మెంట్ అధికారి సంధ్య , పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్రా, ప్రభావతి



**కలసపాడు మేజర్న్యూస్ :** నేటి సమాజంలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు, యువత ,రేపటి భావితరానికి గొప్ప విజ్ఞానాన్ని సంపాదించి శాస్త్రవేత్తలుగా ఎదగాలని సెయింట్ ఆంటోనిస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్రా, ప్రభావతి తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ జాతీయ సైన్స్ డే వేడుకల సందర్భంలో భాగంగా రెండు రోజులపాటు పాఠశాలలో చిన్నారి విద్యార్థులకు సైన్స్ పట్ల మక్కువ కలిగించేందుకు మొబైల్ ప్లాంటేషన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులకు మొబైల్ ప్లానిటోరియం ద్వారా గ్రహాలు, వాటి కదలికలు అంతరిక్షంలో జరిగే పరిశోధనలు అందులో ముఖ్యంగా రాకెట్ ని ఎలా ప్రయోగించాలి, అలాగే నాసా ప్రయోగాల గురించి పిల్లలకు త్రీడి చిత్రంలో చూపించడం జరిగిందన్నారు. తద్వారా విద్యార్థులలో మానసిక ఉల్లాసమే కాకుండా సైన్స్ పట్ల మక్కువ, అంతరిక్షయానంలో జరిగే వివిధ రకాల పరిశోధనలపై అవగాహన కలిగి జ్ఞానాన్ని సంపాదించుకొని రానున్న భావి తరాలవారికి స్పూర్తినిచ్చేవారిగా ఉండాలని ఆమె అన్నారు.

## చుర చుర మంటున్న సూర్య కిరణాలు...చల్ల చల్లగా చలి వేంద్రాలు

**పెండ్లిమర్రి మేజర్న్యూస్ :** రకరకాల పనుల నిమిత్తం గ్రామాలకు చెందిన ప్రజలు మండలకేంద్రాలకు,నియోజకవర్గ కేంద్రాలకు వస్తుండటం సహజం.. అయితే ఎండవేడిమికి తట్టుకోలేని ప్రజలు తమ దాహార్తి తీరేం దుకు మజ్జిగ తాగాలన్నా కూడా పైసలతో పని..ఈ క్రమంలో పెండ్లిమర్రి మండల కేంద్రంలో ప్రతి సంవత్సరం ఓ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ ప్రజల దాహాన్ని తీరుస్తున్న కర్నాటి లక్ష్మీ రెడ్డి ((టీ స్టాల్)) ఉదారతకు చుట్టుపక్క గ్రామాల నుండి వచ్చిన రైతులు, ప్రజలు అభినందిస్తుండడం గమనార్హం.



# జంగాల శివరామ్ రాజకీయాలలో ఉన్నత స్థితికి ఎదగాలి

– ఆర్టీసీ 1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షులు నాగూర్ వలి ఆకాంక్ష



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** వర్ధమాన రాజకీయాలలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి,మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరామ్ అజాత శత్రువు లాంటివారని ఏపీఎస్ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) ప్రశంసించారు.గురువారం రాత్రి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓసూరి కిరణ్ కుమార్,శివరాంలతో కలిసి జనసేన పార్టీ రాయలసీమ కో– కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి సమక్షంలో జంగాల శివరాంని శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ రాజకీయాల్లో అంచలంచలుగా ఎదిగిన జంగాల శివరాం ప్రస్తుతం మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మనుగా వ్యవహరిస్తున్నారని,అదేవిధంగా జనసేన పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు.ఒక జనసేన పార్టీలోనే కాకుండా తెలుగుదేశం,బిజెపి పార్టీల నాయకులు,కార్యకర్తలతో ఎంతో కలిసిమెలిసి ఉంటారని,వారికి ఏ సమస్య వచ్చినా అండగా ఉంటారన్నారు.నిస్వార్థంగా ప్రజాసేవ చేసే అతి కొద్ది మంది రాజకీయ నాయకులలో జంగాల శివరామ్ ఒకరని కితాబునిచ్చారు.ఆ భగవంతుడి ఆశీస్సులతో ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## పంచాయతీల ఆదాయ వనరులపై దృష్టి సారించండి



**తంబళ్లపల్లె, మేజర్న్యూస్ :** తంబళ్లపల్లె మండల కేంద్రంలోనీ సచివాల యాల పరిధిలోని పంచాయతీలలో అధికారులు ఇంటి పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలని స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆయన అధికారులతో సమీక్ష జరిపి పంచాయతీలలో అభివృద్ధి పనుల నిర్వహణతో పాటు పన్ను వసూలు జరిగితే అభివృద్ధి రెట్టింపు అవుతుందని సూచించారు. పంచాయతీల ఆదాయ వనరులపై దృష్టి సారించి నేటి ప్రభుత్వ అభివృద్ధి పనులకు పంచాయతీ నిధులుతోడైతేగ్రామాలుసస్యశ్యామలంగా ఉంటాయన్నారు. అదేవిధంగా హౌస్ హోల్డ్ సర్వే త్వరగా పూర్తి చేయాలన్నారు.వేసవిలో తాగునీటికి మొదటి ప్రాధాన్యతఇవ్వాలని పారిశుద్ధ్యం మెరుగు తోపాటు మౌలికసదుపాయాలపైక్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. ఈ సమీక్షలో ఏవో థామస్ రాజా, డిప్యూటీ ఎంపీడీవోమారుతీకుమార్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అందూరి రాజగోపాల్ రెడ్డి



**కడప క్రైమ్ మేజర్న్యూస్ :**
కడప నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన రాకేశ్ చంద్రని శుక్రవారం నగరంలోని పదవ డివిజన్ మాజీ కార్పొరేటర్ తెలుగుదేశం పార్టీ నాయకులు అందూరి రాజగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి కమిషనర్‌కు పూల బొకే అందించి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కడప నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. అంతేకాకుండా రాబోయే వేసవి కాలంలో నగరంలో ప్రజలకు ఎక్కడ నీటి కొరత లేకుండా చూడాలని కోరారు. డివిజన్లో సిసి రోడ్లు డ్రైనేజీ వంటి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు తమవంతు సహకారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనగర ఆర్గనైజింగ్‌సెక్రటరీబోనంశిలాస్,టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు నసీరుద్దీన్ ,7వడివిజన్‌మాజీకార్పొరేటర్ గొంటు ముక్కల చిన్నబాబు, సుదర్శన్ రెడ్డి, రాజ శేఖర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి 32 డివిజన్ టిడిపి ఇన్చార్జి అర్జున్,నగరకార్యదర్శికోనేటివెంకటేష్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదల వైద్యానికి భరోసా

– స్పష్టం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు – బి.కొత్తకోటకు చెందిన ఇందిరా దేవికి రూ.3.86 లక్షల చెక్కు అందజేత



**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :**
ముఖ్యమంత్రి సహాయ నిధి ఏపీలో నిరుపేదల వైద్యానికి భరోసా కల్పిస్తోందని తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు.శుక్రవారం మదనపల్లి పట్టణంలోని దేవత నగర్ నందు గల రాజంపేట పార్లమెంట్ కార్యాలయంలో టిడిపి పెద్దమండ్యం మండల అధ్యక్షులు జిట్టా వెంకటరమణ,బి.కొత్తకోట మండల అధ్యక్షుడు నారాయణస్వామి రెడ్డి,బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగ రాజు, తెలుగు యువత రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు టి.సుదర్శన్ రెడ్డిలు బి.కొత్తకోట పట్టణానికి చెందిన ఇందిరా దేవికి మంజూరైన రూ.3,86,522ల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి ఇతర రాష్ట్రాలలోని కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్న వారికి సీఎం సహాయ నిధి ద్వారా వారు ఖర్చు చేసిన నగదును అందించి ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,యువమంత్రి నారా లోకేష్ బాబులు రాష్ట్ర అభివృద్ధి,ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గంలోనిటిడిపినాయకులు,కార్యకర్తలకు మరియు ప్రజలకుఅండగాఉంటామని వారు స్పష్టం చేశారు.

# ఘనంగా శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం



- ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడమే లక్ష్యం
- ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ శ్రీహరి,డాక్టర్ భారతిలు స్పష్టం
- హాజరైన వివిధ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు

**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** గ్రామీణ,పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వాహకులు,ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీహరి (ఎం.ఎస్),డాక్టర్ భారతిలు పేర్కొన్నారు.శుక్రవారం అన్నమయ్య కేంద్రమైన మదనపల్లి పట్టణం,సొసైటీ కాలనీ,రెండవ మెయిన్ నందు అధునాతన హంగులతో నిర్మితమైన నూతన భవనంలో ఆసుపత్రిని అట్టహాసంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవానికి వివిధ పార్టీల నాయకులు,పుర ప్రముఖులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీహరి మాట్లాడుతూ తాను గతంలో బెంగళూరు మణిపాల్ ఆసుపత్రి నందు జనరల్ సర్జనుగా పనిచేశానన్నారు. అనంతరం మదనపల్లి పట్టణంలో కదిరి రోడ్డు, రాఘవేంద్ర బుక్ స్టాల్ పక్కన ఉన్న భవనం నందు శ్రీ సాయి హాస్పిటల్ సేవలు ప్రారంభించడం జరిగిందన్నారు.మా ఆసుపత్రి నందు అన్నిరకాల జబ్బులకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందన్నారు.ముఖ్యంగా ల్యాప్రోస్కోఫిక్ శస్త్ర చికిత్సలు,క్యాన్సర్ వ్యాధికి సంబంధించిన శస్త్ర చికిత్స,అధునాతన సాంకేతిక విధానంతో నిర్వహించడం మా ప్రత్యేకత అన్నారు.అదేవిధంగా షుగర్ సంబంధిత జబ్బులకు ప్రత్యేక వైద్యం అందించబడుతుందన్నారు.దంతవైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.24/7 ప్రజలకు వైద్యసేవలు అందుతాయన్నారు.నూతన భవనంలో వైద్యసేవలు ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని,తక్కువ ఫీజులతోప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడమే తమ సంకల్పమన్నారు.మా ఆహ్వానం మేరకు ఆసుపత్రి ప్రారంభోత్సవానికి విచ్చేసిన అతిథులు, రాజకీయ ప్రముఖులు, ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు.అనంతరం అందరికీ విందు భోజనం వడ్డించారు.

## మైనర్‌లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవు

ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి



**నందలూరు మేజర్‌న్యూస్:** మైనర్ లకు వాహనాలు ఇస్తే వారి తల్లదండ్రుల పైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. శుక్రవారం కడప రేణిగుంట జాతీయ రహదారి లో వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వాహన దారులకు సూచనలు జారీ చేశారు. 18 సంవత్సారాలు కన్న తక్కువ వయసు కల్గిన పిల్లలకు ద్విఅచక్ర వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మైనర్ లు వాహనాలు నడిపితే కఠినమైన నిబంధనలు తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. వాహనాలకు సంబందించిన పత్రాలు మరియు హెల్మెట్ తప్పని సరిగా ఉపయోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లు విజయ్ భాస్కర్, రాజు, మరియు కానిస్టేబుల్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్మిషన్లకు కరపత్రాలు విడుదల

– సీఐ టి.నరసింహులు చేతుల మీదుగా పంపిణీ



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్ 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్లకు కరపత్రాలు విడుదల చేశారు. వేంపల్లె సిఐ టి.నరసింహులు చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. అనంతరం సిఐ టి.నరసింహులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైస్కూల్ ప్లస్ లో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించాలన్నారు. ఎలాంటి ఖర్చు లేకుండా ప్రభుత్వం బాలికల విద్యకు కృషి చేస్తోందన్నారు. ఉచిత భోజనం, పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, ఎంసెట్ కోచింగ్ ద్వారా మెటీరియల్, తల్లికీ వందనం తదితర అనేక విద్యా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, విధ్యార్థినిలు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగాంజనేయులు, పీజీటీ లు చెరుకూరు శ్రీనివాసులు,ఆవుల వెంకట్,సురేష్‌రెడ్డి,రమేష్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## కడప బీజేపీ మీడియా జిల్లా కన్వీనర్‌గా భవ్య దొండ్లవాగు

పులివెందుల బీసీ మహిళా నాయకురాలికి కీలక బాధ్యతలు



**కడప మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ కడప జిల్లా మీడియా విభాగం మీడియా సంబం ధాల జిల్లా కన్వీనర్‌గా పులివెందుల నియోజకవర్గానికి చెందిన బీసీ మహిళా నాయకురాలు భవ్య దొండ్లవాగును నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకట సుబ్బారెడ్డి అధికారికంగా ప్రకటించారు,జిల్లాఅధ్యక్షుడు మాట్లాడుతూ భవ్య పార్టీకి నిబద్ధతతో పనిచేస్తున్నారు, ఆమెపై విశ్వాసంతో ఈ బాధ్యతలు అప్పగించాం అని తెలిపారు, ఈ సందర్భంగా భవ్య దొండ్లవాగు మాట్లాడుతూ నాపై నమ్మ కం ఉంచిఇంతముఖ్యమైనబాధ్యతలుఅప్పగించినపార్టీనాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు, మీడియాతో సమన్వయం చేస్తూ బాధ్యతాయుతంగా పనిచేస్తానని,కడప జిల్లాలో పార్టీకిమంచి పేరు తీసుకురావడానికి పూర్తి కృషి చేస్తాను అని అన్నారు..

## విద్యార్థులకు ‘వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్’ ఘన సన్మానం




**నందలూరు మేజర్‌న్యూస్:** జాతీయ స్థాయి ‘నేషనల్ స్టూడెంట్స్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ (సీజన్ 9)’లో అద్భుత ప్రతిభ కనబరిచి, విజేతలుగా నిలిచిన నందలూరు లోని విజ్డమ్ స్కూల్ విద్యార్థులను ‘విశ్వ మానవ అధికార పరిషత్’ (వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్) ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఫిబ్రవరి 26, 2026న జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి ప్రముఖులు పాల్గొని విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈవీద్యలోక నిర్వహించిన ఈ ప్రతిష్టాత్మక పోటీలలో దేశవ్యాప్తంగా 2,200 జట్లు పాల్గొనగా, విజ్డమ్ పాఠశాల విద్యార్థులు రూపొందించిన ‘సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ప్రాజెక్ట్ అత్యుత్తమంగా నిలిచింది. కఠినమైన పోటీని తట్టుకుని, సెమీఫైనలిస్ట్ మరియు ఫైనలిస్ట్ జాబితా లో స్థానం సంపాదించుకుని, చివరకు జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోవడం విశేషం. విజేత విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, పతకాలు మరియు మెమెంటోలను కౌన్సిల్ ప్రతినిధులు అందజేశారు.కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మస్తాన్ సాహెబ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు:రాష్ట్ర ఉపాధ్యక్షుడు: రవితేజ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ జుల్ఫికర్ రాయలసీమ జోన్ టీచర్ సెల్ ప్రెసిడెంట్ వరప్రసాద్ రాయలసీమ జోన్ అధ్యక్షుడు అంకిపల్లి శివకుమార్ కడప జిల్లా అధ్యక్షుడు వెంకట సురేష్ రెడ్డి హాజరయ్యారు.కొత్త గా సంస్థ విస్తరణలో భాగంగా, ముక్కర రాధ గారిని రాయలసీమ జోన్ ఇన్‌చార్జ్ (టీచర్ సెల్)గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మస్తాన్ సాహెబ్ అధికారిక నియామక పత్రం మరియు ఐడి కార్డును అందజేశారు. విశ్వ మానవ అధికార పరిషత్ ఆశయాలను, విద్యార్థుల హక్కులను ప్రజల్లోకి బలంగాతీసుకెళ్లాలనిఆమెకు సూచిం చారు. సందర్భంగా కౌన్సిల్‌ప్రతినిధులు విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి, వారి కెరీర్ పట్ల మరియు విద్యార్థుల హక్కుల పట్ల అవగాహన కల్పించారు.

## మార్చి 1న గురుకులంలోప్రవేశ పరీక్ష

**రాజుపాళెం,మేజర్‌న్యూస్;** వెల్లాల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి జూనియర్ ఇంటర్ లో ప్రవేశాలకు మార్చి 1 ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ తులశమ్మ తెలిపారు 6వతరగతి నుండి 10వ తరగతి వరకు మిగులు సీట్ల ప్రవేశాలకు మార్చి 8న ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు ఈ సీట్లకు దరఖాస్తు చేసుకున్న బాలికలు సంబంధిత వెబ్ సెట్ ద్వారా హాల్ టికెట్లు తీసుకోవాలని తెలిపారు ప్రవేశపరీక్షకు హాజరయ్యే బాలికలు హాల్ టికెట్ ఆధార్ కార్డు ఫోటో బాల్ పాయింట్ పెన్ ఎగ్జామ్ ప్యాడ్ తీసుకొని రావాలని తెలిపారు

## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు వితరణ



**తొండూరు మేజర్‌న్యూస్ :** తొండూరు మండలంలోని మల్లెల గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న16 మంది విద్యార్థులకు “పెన్నులను మరియు ఎగ్జామ్ ప్యాడ్లను“ పంపిణీ చేసిన ఎమ్మెల్సీ శ్రీ భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డి బావమరిది శంకర్ రెడ్డి జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు బొజ్జ మైసూరా రెడ్డి స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ కోనేటి సుధాకర్ తాళ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి సుధీర్ రెడ్డి రాఘవ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ మాట్లాడుతూ వచ్చే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు “ప్రథమ బహుమతిగా 10,000 రూపాయలను“ ప్రకటించారు. విద్యార్థులకు అల్ ది బెస్ట్ చెప్పి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి

– బి.కొత్తకోట సిఐ గోపాల్ రెడ్డి సూచనలు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** అపరిచిత వ్యక్తుల పట్లమహిళలుఅప్రమత్తంగాఉండాలని బి.కొత్తకోట సిఐ గోపాల్ రెడ్డి సూచించారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో బి.కొత్తకోట పరిసర ప్రాంతాలలో రేషన్ బియ్యం, పెన్షన్లు ఇస్తామని మీ ఫోటో తీసి పంపించాలని మీ మెడలో బంగారు ఉంటే ఫోటోలో ఉన్నత కుటుంబం అనుకుంటారని కొంతమంది మహిళలని మభ్యపెడున్నారన్నారు. బంగారు గొలుసులు తీసి పక్కన పెట్టమని,ఫోటో తీసుకుంటామని వారు బంగారు గొలుసులు తీసి పక్కన పెడితే ఫోటో తీసినట్టు నటించి బంగారు గొలుసు తీసుకొని పారిపోయి కొత్త రకం దొంగతనాలకు తెరతీశారన్నారు.శుక్రవారం వేకువజామున ఇందిరమ్మ కాలనీలో ఒక పెద్దావిడను మోసం చేసి 45 గ్రాముల బంగారు గొలుసుతో దొంగలు ఉడాయించారన్నారు.అలాగే బైపాస్ రోడ్డులో ఇద్దరు మహిళలు ఉండగా వారికి ఇలాగే చెప్పడంతో మహిళలుఅనుమానంతోకేకలువేయడంతో దొంగలు పారి పోయా రన్నారు.దయచేసి బి.కొత్తకోట పరిసర ప్రాంతాల్లో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా రేషన్ బియ్యం,పెన్షన్లు ఇస్తామని చెప్పిన వారిని వెంటనే పట్టుకొని పోలీసు వారికి అప్పగించాలని ఆయన సూచించారు.

## ఓబుల్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని బంగ్లా రోడ్డులో నివాసం ఉంటున్న కాశినాయన మండలం నాయనపల్లి కు చెందిన బసిరెడ్డి చెంచు ఓబుల్ రెడ్డి( రిటైర్డ్ ఎంపీడీవో ) శుక్రవారం మరణించడం జరిగింది . విషయం తెలుసుకున్న బద్వేల్ టిడిపి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి స్వగృహానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమెతోపాటు పోరుమామిళ్ల మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## రాజుపాలెం హౌసింగ్ లేఔట్‌ను తనిఖీ చేసిన గృహ నిర్మాణ శాఖ జిఎం

▪ అసంపూర్తిగా ఉన్న ఇండ్లను మార్చి చివరి లోపల పూర్తి చేయాలి ▪ జనరల్ మేనేజర్ వెంకటరమణ



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని రాజుపాలెం హౌసింగ్ లేఔట్‌ను ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ శాఖ స్పెషల్ ఆఫీసర్ మరియు జనరల్ మేనేజర్ (జి.ఎం.) వెంకటరమణ శుక్రవారం సందర్శించారు. క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయన, లేఔట్‌లో లబ్ధిదారులకు కల్పిస్తున్న మౌలిక వసతులపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజుపాలెం లేఔట్‌లో మొత్తం 233 గృహాలు మంజూరు కాగా, ఇప్పటివరకు 113 గృహాల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మిగిలిన 120 గృహాలు వివిధ దశలలో ఉన్నా యని, లబ్ధిదారులకు అవసరమైన సదుపాయాలను కల్పిస్తూ మార్చి నెల చివరి నాటికి వీటిని పూర్తి చేయాలని అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. గృహ నిర్మాణాల్లో జాప్యం లేకుండా వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలోహౌసింగ్‌జిల్లా అధికారి రాజారత్నం, మైదుకూరు డి.ఇ.ఇ. రమేశ్ బాబు, మరియు మండలహౌసింగ్‌సిబ్బంది సత్యనారాయణ, రమణ, టిడిపి నాయకులు పెంచికలపాటి వెంకట సుబ్బనాయుడు, శెట్టి నాగరాజు, తరిబోయిన రమేశ్, జెర్రి గురుప్రసాద్, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ రత్నమ్మ మరియు లేఔట్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సమస్య మీది పరిష్కారం మాది

**నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**



**రాజంపేట,మేజర్‌న్యూస్;** ప్రజా సమస్యల పరిష్కారానికి “ ప్రజాదర్బార్“ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.శుక్రవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ ను చమర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజాదర్బార్‌లో వచ్చిన సమస్యలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని,ఆ సమస్యపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదే అని చమర్తి జగన్ మోహన్ రాజుతెలియజేశారు. అంతకుముందు ప్రజాదర్బార్ నందు స్వయంగా అర్జీలను స్వీకరించి అర్జీదారులతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ నాయుడు, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయదేవి, తెలుగు యువత రాష్ట్ర నాయకులు రేవూరి నరసింహ,పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ నాయుడు, పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయదేవి, సర్పంచ్ కోటయ్య నాయుడు,మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు,సొసైటీ డైరెక్టర్లు బండారు రెడ్డి శేఖర్ గౌడ్,పరశురాం నాయుడు,మాజీ మండల ఉపాధ్యక్షులు సతీష్ రాజు,తెలుగు యువత రాష్ట్రనాయకులురేవూరి నరసింహ,తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు జగదాభి పాండురాజు, వార్డు అధ్యక్షులు అంజిబాబు,పీరు సాహెబ్, తదితరులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# శేష వాహనంపై భక్తులకు పురవీధులలో దర్శనమిచ్చిన శ్రీనివాసుడు

- వేద మంత్రాలు నడుమ బ్రహ్మోత్సవాల సందర్భంగా తొలిరోజు ధ్వజారోహణ
- శేష వాహనముపై శ్రీనివాసుడు భక్తులకు దర్శనం



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మండలంలోని లక్ష్మీ పాలెం గ్రామంలో వెలసి యున్న శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను ఆలయ చైర్మన్ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కడప జిల్లాలోని పేరు లక్ష్మీ పాలెం దేవస్థానం గుర్తింపు తెచ్చే విధంగా లక్షలాది రూపాయలు ఖర్చు చేసి అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నారు.కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం నుంచి ధ్వజారోహణ కార్యక్రమం కనుల పండుగ జరిగింది సంతానం లేని మహిళలు ఉపవాసం ఉండి మండుటెండలో స్వామివారికి వరపడి మధ్యాహ్నం వరకు ఉపవాసం ఉండి మొక్కులు తీర్చుకున్నారు సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని ఆలయ ప్రధాన అర్చకులు మొగదలై భరద్వాజ్ పూలతో ప్రత్యేక అలంకరణ చేసి హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు నేత్రపర్వంగా జరిగింది స్వామివారి ప్రసాదాన్ని కుడి ముద్దలుగా తయారుచేసి ఉపవాసము ఉన్న మహిళలకు కుడి ముద్ద రూపంలో అందించారు అనంతరం సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని గ్రామ మాడవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు రాత్రి శేష వాహనంపై శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు గ్రామ మాడవీధుల్లో గ్రామోత్సవంనిర్వహించారు ఈ కార్యక్రమం సందర్భంగా భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు గ్రామపెద్దలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు..







# విద్యార్థులను భావి శాస్త్ర వేత్తలుగా తీర్చిద్దేందుకు కృషి



**రాజంపేట,మేజర్‌న్యూస్;** తమ పాఠశాలలో చదివే విద్యార్థులను భావి శాస్త్రవేత్తలు గా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషిచేస్తున్నట్లు రాజు హై స్కూల్ సీఈఓ గుంటిమడుగు రఘురామ రాజు, హెచ్ఎం వి.మోహన్ రెడ్డి తెలిపారు. ఈనెల 28వ తేదీ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాజు హైస్కూల్ బ్రాంచ్ -1 విద్యార్థులు సైన్స్ ఉపాధ్యాయులు ఫర్హానా, శశికళ, సుమలత, నరహరి, శివకుమార్, శివజ్యోతి, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తయారు చేసిన ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు. ఈ ప్రాజెక్ట్ లను రఘురామరాజు, మోహన్ రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోనూ ప్రతిభ ఉందని, వారి ప్రతిభకు తమ పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు ప్రాజెక్ట్ ల తయారుపై సూచనలు, సలహాలు ఇవ్వడంతో విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్ట్ లు తయారు చేశారని తెలిపారు. విద్యార్థుల తల్లి దండ్రులు తమ పిల్లలు శాస్త్రవేత్తలు అయ్యేందుకు ప్రోత్సహిస్తే దేశానికి సేవ చేసే శాస్త్రవేత్తలు కాగలరని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి కూడా శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. శాస్త్రీయ ఆలోచనలతోనే దేశం అభివృద్ధి చెందగలదన్నారు. విద్యార్థులు ప్రాజెక్ట్ లు తయారు చేసే సమయంలోఏవైనాసందేహాలు వస్తే ఉపాధ్యాయుల ద్వారా ఎప్పటికప్పుడు సందేహాలను నివృత్తి చేసుకోవాలనితెలిపారు. సైన్స్ జగతికి మూలమని, అందువల్ల సైన్స్‌పై అవగాహన పెంచుకొని శాస్త్రవేత్తలు కావాలని సిఈఓ, హెచ్ఎం, సైన్స్ ఉపాధ్యాయులుఆకాంక్షించారు. విద్యార్థులు దాదాపు వంద ప్రాజెక్ట్ లు ప్రదర్శించారని, వంద ప్రాజెక్ట్‌లుకూడాసమాజానికిఉపయోగపడే విద్యార్థులు తయారు చేయడం ఎంతైనా అభినందనీయమని తెలిపారు. ఈకార్యక్రమంలో లోయర్ సెక్షన్ ఇంచార్జ్ హబీబ్, సైన్స్ ఉపాధ్యాయులు పి.ఫర్హానా, ఎస్.శశికళ, సుమలత, నరహరి, శివకుమార్, శివజ్యోతి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణోత్సవం

**- శ్రీనందీశ్వర ఆలయ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి**



**వేంపల్లె మేజర్‌న్యూస్:** మండలంలోని నందిపల్లి గ్రామంలో వెలసిన శ్రీనందీశ్వరుడి ఆలయంలో కన్నుల పండుగగా శివపార్వతుల కళ్యాణోత్సవం కమనీయంగా సాగిందని ఆలయ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం కనుమల్ల సత్యనారాయణ శర్మ నేతృత్వంలో తాలమేళాలాల నడుమ శివపార్వతుల కళ్యాణోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. మాంగల్యధారణ, తలంబ్రాలు, హారతి, మంత్రోచ్చరణలతో నిర్వహించి భక్తులకు ప్రసాదాలను అందజేశారు. బ్రహ్మంగారిమఠం పీఠాధిపతి శ్రీగిరిజానంద స్వామి నందీశ్వరుడిని దర్శించుకుని హారతి, అర్చన తదితర విశేష పూజలు నిర్వహించారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత బ్రహ్మశ్రీ డా.ఎల్వీ.గంగాధర్ శాస్త్రీచే గీత గాన, ప్రవచనాలు నిర్వహించారు. వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శక్తి యాప్, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

**- సిఐ టి.నరసింహులు**



**వేంపల్లె మేజర్ న్యూస్:** శక్తి యాప్ ని డౌన్లోడ్ చేసుకొని ఆపద సమయంలో పోలిస్ రక్షణ పొందవచ్చని వేంపల్లె సీఐ టి.నరసింహులు అన్నారు. శుక్రవారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాల నిర్మూలన, ఇవ్ టీజింగ్, సైబర్ క్రైమ్, రోడ్డు బధ్రత నియమాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క విద్యార్థిని వీటి పట్ల అవగాహన కలిగి సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగాంజనేయులు, పీజీటీ లు చెరుకూరు శ్రీనివాసులు, ఆవుల వెంకట్, సురేష్ రెడ్డి, రమేష్, పద్మావతి, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంను కలిసిన శ్రీనివాసరెడ్డి

**కడప రూరల్ మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబును అమరావతిలో సచివాలయంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి కడప నగర అభివృద్ధి పై పలు కీలక ప్రతిపాదనలను వివరించి, వాటికి సంబంధించిన వినతి పత్రాలను సమర్పించారు. మౌలిక సదుపాయాల కల్పన, పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం పై సీఎంతో చర్చించారు. నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తామని సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.



# మిట్స్ సీఎస్ఈ (ఏఐ) విభాగంచే ఘనంగా “ఔరా - 2026“ సింపోజియం




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లో గల మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు కంప్యూటర్‌సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విభాగం వారు శుక్రవారం జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం ఔరా - 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా కోయంబత్తూరుకు చెందిన ఫౌండర్ అండ్ సిఈఓ సబరినాథన్ ముత్తు,గేట్వేస్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్,చెన్నై హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది కేవలం సాఫ్ట్వేర్ ఇంజనీర్లకే పరిమితమైన అంశం కాదని,ప్రతి వ్యక్తి రోజువారీ జీవితంలో వినియోగిస్తున్న స్మార్ట్‌ఫోన్ యాప్‌ల నుంచి ఆరోగ్య,బ్యాంకింగ్,రవాణా సేవల వరకు ఏఐ ప్రభావంవిస్తరించి ఉందన్నారు.కృత్రిమ మేధస్సును ఏ రంగంలోనైనా సమర్థవంతంగా వినియోగిస్తే ఆ రంగం యొక్క ఉత్పాదకత మరియు నాణ్యత రెట్టింపుఅవుతాయనితెలిపారు.విద్య నుంచి వైద్యం, వ్యవసాయం నుంచి పరిశ్రమల వరకు ఇప్పుడు ఏఐ ప్రమేయం లేని రంగం దాదాపుగా లేదన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యువ సాంకేతిక విద్యార్థుల మధ్య సాంకేతిక ఆవిష్కరణలు,సహకార అభ్యాసం మరియు ఆలోచనల మార్పిడిని ప్రోత్స హించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. విద్యార్థులు జనరేటివ్ ఏఐ,డేటా అనలిటిక్స్,మెషిన్ లెర్నింగ్ మరియు ఏఐ ఆధారిత పరిశోధనలలో నూతన ఆవిష్కరణలు చేయాలని, వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో ఏఐ భవిష్యత్తులో ముఖ్యపాత్రపోషిస్తుందనితెలిపారు.ఇందులో భాగం గాఆధునికసాంకేతిక సెషన్‌లు,పేపర్ ప్రెజెంటేషన్ లు,ప్రాజెక్ట్ ఎక్స్‌పోలు జనరేటివ్ ఏఐ ఆధారిత పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదుబహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,డీన్-స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ డాక్టర్ చంద్ర ప్రకాష్ గుప్తా, విభాగాధిపతి డాక్టర్ ఆర్.కల్పనా,కో - ఆర్డినేటర్స్ డాక్టర్ కే.హేమలత,డాక్టర్ చొక్కనాథన్, పి.రఘు రామన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్సి డిఏ ఐఆర్‌లను వెంటనే ప్రకటించాలి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్** : ఏపీటీఎఫ్ పోరుమామిళ్ల రీజియన్ పరిధిలో వివిధ మండలాలలో సమస్యలపై ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పోరు మామిళ్లలోని జడ్.పి.హెచ్.ఎస్ మెయిన్ స్కూల్, గిరినగర్‌లోని ఎంపీయు పి స్కూల్, మరియు టేకూరుపేట,కాశీనాయన మండలంలోని నరసాపురం జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ నందు పాంప్లెట్స్ ఆవిష్కరణ చేశారు. అలాగే పోరుమామిళ్ల లోని తహశీల్దార్ కార్యాలయం వద్ద సమస్యలపై ఉపాధ్యా యుల బృందం నిరసన తెలియజేసి, తాసిల్దార్ కు మెమొరాండం సమర్పిం చారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర , జిల్లా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, పి ఆర్ సి, ఐఆర్ ఇవ్వకపోతే భవిష్యత్ లో ఢిల్లీలో ధర్నా చేయవలసి వస్తుందని వారు నిరసన తెలిపారు.

# బాధితులకు భరోసా మా బాధ్యత

- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ
- నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట,మేజర్ న్యూస్;** ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఆరోగ్య సేవలు లభించని వ్యాధులకు వైద్య సహాయం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు.శుక్రవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 34,05,462 మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు చమర్తి జగన్ మోహన్ రాజు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తిగా



నిర్వీర్యం చేసిందని చమర్తి విమర్శించారు. అంతే కాకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక సీఎంఆర్ఎఫ్ ను పునరుద్ధరించి,అపన్న హస్తంగా నిలుస్తుందన్నారు. అంతకుముందు లబ్ధి దారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు కి,నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు కు లబ్ధిదారులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ నాయుడు,పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయదేవి,సర్పంచ్ కోటయ్య నాయుడు,మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు,సొసైటీ డైరెక్టర్లు బండారు రెడ్డి శేఖర్ గౌడ్,పరశురాం నాయుడు,మాజీ మండల ఉపాధ్యక్షులు సతీష్ రాజు,తెలుగు యువత రాష్ట్ర నాయకులు రేవూరి నరసింహ,తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు జగదాభి పాండురాజు, వార్డు అధ్యక్షులు అంజిబాబు,పీరు సాహెబ్, తదితరులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 28న సైన్స్ దినోత్సవం

**పులివెందుల మేజర్ న్యూస్ :** ప్రతి ఏడాది ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీ అందులో భాగంగా ఫిబ్రవరి 28 శనివారం పట్టణంలోని మిట్టమల్లేశ్వర స్వామి హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దేదినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ వేర్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ రవి కిషోర్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిట్ట మ ల్లేశ్వర పాఠశాల లో నిర్వహించే సైన్స్ దినోత్సవానికి పిల్లలు ఉపాధ్యాయులు అందరూ తప్పక హాజరు కావాలన్నారు శనివారం 9 గంటల నుంచి 12 వరకు సైన్స్ వేర్ నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు

# నేడు జరిగే స్వచ్ఛరథం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** సంబేపల్లిలోని మండల పరిషత్ కార్యాలయం నందు నేడు శనివారం జరిగే స్వచ్ఛ రథం ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు పంచాయితీ అభివృద్ధి అధికారులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో సునీల్ కుమార్ తెలిపారు. నేడు శనివారం ఉదయం 11:అట గంటలకు జరుగు స్వచ్ఛరథం ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు హాజరయ్యేలా పంచాయితీ అభివృద్ధి అధికారులు చూడాలన్నారు. స్వచ్ఛ రథం ప్రారంభోత్సవ కార్యక్రమం గురించి సర్పంచులకు తెలియజేయాలన్నారు.

# నూనె గింజల సాగుతోనే రైతులకు అధిక లాభాలు

- ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. ఎన్. కృష్ణ ప్రియా
- పెద్దబాకరాపురంలో అవగాహన సదస్సు

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను ఇచ్చే నూనె గింజల సాగుపై దృష్టి సారించాలని కడప ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. ఎన్. కృష్ణ ప్రియా సూచించారు. శుక్రవారం దువ్వూరు మండలం లోని పెద బాకరాపురం గ్రామంలో షెడ్యూల్ క్యాస్ట్ ఉప ప్రణాళిక ( ఎస్సీ ఎస్పీ ) కింద నూనె గింజల పంటల ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వేరుశెనగ, నువ్వులు, సూర్యకాంతి



వంటి పంటలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని, వీటి సాగు ద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం కావొచ్చని తెలిపారు. ప్రస్తుతం దేశీయంగా వంట నూనెల అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడుతున్నామని, స్థానికంగా ఉత్పత్తి పెంచడం ద్వారా స్వయం సమృద్ధి సాధించవచ్చని ఆకాంక్షించారు.సాగులో అధిక దిగుబడులు సాధించాలంటే రైతులు పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, ఆధునిక యాజమాన్య పద్ధతులు పాటించాలని ఆమె కోరారు. ముఖ్యంగా మేలైన మరియు అధిక దిగుబడినిచ్చే విత్తనాలను ఎంపిక చేసుకోవడం.సమగ్ర సస్యరక్షణ మరియు పురుగుమందుల వినియోగంపై అవగాహన పెంచుకోవడం.నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో నీటి సంరక్షణ పద్ధతులను పాటించడం వంటి అంశాలపై రైతులకు దిశానిర్దేశం చేశారు.

# శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో హోమాలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో ఆరుద్రనక్షత్రం సందర్భంగాశుక్రవారంప్రాతః కాలం నుండి స్వామివారికిరుద్రాభిషేకాలు,అమ్మవారికి కుంకుమార్చనలు,విశేషంగా గోపూ జగణపతి,నవగ్రహ,ఉపగ్రహ,ఉపదేవత,మృత్యుంజయ మహా హోమాలు ఆలయ ఈ.ఓ. కే.వి.రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాముల బృందంతో నిర్వహించారు.



# ప్రజలు భాగస్వామ్యంతోనే వ్యాధులను తరిమేయొచ్చు

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నీలాపురం, రాంసాయి నగర్ గ్రామాలనందు ఫ్రైడే డ్రైడే లో భాగంగా ఆరోగ్య సిబ్బంది ఇంటింటి ఫీవర్ లార్వా సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇంటి పరిసరాలను ఇంటిలోని నీటి నిల్వలను క్షుణంగా పరిశీలించి లార్వ ప్రదేశాల్లో అబేట్ ద్రావణాన్ని పిచికారి చేయడం జరిగింది.. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు తయారు చేసిన ఆహార నాణ్యతనుమరియూ తాగునీటిని, ఆహారపదార్థాలు ఉంచుగదిని మరియూ పరిసరాలను పరిశీలించడ మైనది..ఈ సందర్భంగా ఆరోగ్య సహాయకారి జనార్ధనరావు మాట్లాడుతూ ఇంటి నుండి వెలువడిన నిలిచిపోయిన నీరు,మరియు తేమ దోమలకు సరైన సంతానోత్పత్తి ప్రదేశాలుగా మారుతాయని.దోమలుకుట్టడంతో డెంగ్యూ, మల ేరియా చికున్‌గున్యా వంటి ప్రాణాంత వ్యాధులను వ్యాపిస్తాయని.వేసవి కాలంలో ఎండ తీవ్రత, అధిక వేడి కారణంగా వడదెబ్బ, డీహైడ్రేషన్ , ఫుడ్ పాయిజనింగ్, అతిసారం (విరేచనాలు) వంటి వ్యాధులు ఎక్కువగా వస్తాయని. వీటితో పాటు చర్మంపై దద్దుర్లు ,కండ్లకలక , టైఫాయిడ్, కామెర్లు , చికెన్ పాక్స్ (అమ్మవారు) వంటి సమస్యలు కూడాతరచుగాకనిపిస్తాయని. కావున కుటుంబ ఆరోగ్యం మరియు సౌకర్యానికి ప్రతి కుటుంబం వారు వారానికి ఒక మారు తప్పనిసరిగా ఫ్రైడే డ్రైడే పాటించడం, నీటి నిల్వ పాత్రలను గట్టిగా కప్పి ఉంచడం. ఆహార పదార్థాలపై మూతలు



ఉంచడం, కాచి చల్లార్చిన నీటిని త్రాగడం.ఇంటి వాతావరణాన్నిపరిశుభ్రంగాపొడిగా ఉంచుకోవడం వీటితోపాటు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవడంతో వచ్చే వ్యాధుల నుండి సురక్షితంగా ఉండవచ్చునని వ్యాధులను తరిమేయాలంటే ప్రజలభాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందని అవగా హన కల్పించడ మైనది. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ ఇలవరిసి, ఏఎన్ఎమ్ శివకుమారి, మరియు ఆశాలు లక్ష్మీదేవి, కుమారి, సుభాషిని తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

– సమగ్ర శిక్షా ఏపీసీ డాక్టర్ నున్నా అనురాధ వెల్లడి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** విద్యాహక్కు చట్టం ప్రకారం 202627 విద్యా సంవత్సరానికి జిల్లాలోని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో పేద మరియు బలహీన వర్గాల పిల్లలకు 1వ తరగతిలో 25 శాతం ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సమగ్ర శిక్షా జిల్లా అదనపు ప్రాజెక్టు కో – ఆర్డినేటర్ డాక్టర్ నున్నా అనురాధ తెలిపారు. ఉచిత ప్రవేశాలపై విస్తృత ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక జిల్లా సమగ్ర శిక్షా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాచారబోర్డునుఏపీసీప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీసీ మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం 12(1)(సి) నిబంధనల ప్రకారం ప్రతి సంవత్సరం ప్రైవేట్ పాఠశాలల్లో కల్పించే ఉచిత ప్రవేశాలపై విస్తృత ప్రచారం నిర్వహించడం అన్ని మండల విద్యాశాఖాధికారుల బాధ్యతని పేర్కొన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తులకు ప్రజలకు సహాయంగా జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖాధికారుల కార్యాలయాల్లో హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేయాలని ఏంఈఓలకు సూచించారు. అలాగే మండలంలోని వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ల సహకారంతో అన్ని గ్రామవార్డు సచివాలయాల్లో కూడా హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండల విద్యాశాఖాధికారుల కార్యాలయాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బ్యానర్లు, కరపత్రాలు ప్రదర్శించాలన్నారు. ఐబీ, సీబీఎస్ఇ, ఐసీఎస్ సి మరియు స్టేట్ సిలబస్ ఉన్న అన్ని ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలకు ఈ పథకం వర్తిస్తుందని , అనాథలు, హెచ్ఐవి బాధితుల పిల్లలు, దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఆర్థికంగా వెనుకబడిన మైనార్టీలు ఓసీ వర్గాలకు చెందిన ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న పిల్లలు ఈ పథకానికి అర్హులన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మార్చి 10వ తేదీ లోపు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో గ్రామ/వార్డు సచివాలయాలు, మండల విద్యా కార్యాలయాలు లేదా మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తు సమయంలో విద్యార్థి జనన ధృవపత్రం, కుల ధృవపత్రం, వార్షిక ఆదాయ ధృవపత్రం జత చేయాల్సి వుంటున్నదన్నారు. సందేహాల కోసం 1800–4258–599 అనే టోల్‌ఫ్రీ నెంబరును సంప్రదించవచ్చని, అర్హులైన విద్యార్థులకు సీట్ల కేటాయింపు మార్చి 25న లాటరీ విధానంలో నిర్వహించబడుతుందని తెలిపారు. సచివాలయం పరిధిలో 3 నుండి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలను ఎంపిక చేసుకోవాలని, ఒక కిలోమీటరు పరిధిలో ఉన్నపాఠశాలలకు ప్రథమ ప్రాధాన్యతనిస్తారన్నారు. ప్రజలుఈఅవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని ఏపీసీ సూచించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా సెక్టోరియల్ అధికారులు కరుణాకర్, సుమతి, అసాదుల్లా, యశోద, కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు, రేపు జాతీయ సదస్సు



**కడప టౌన్,మేజర్ న్యూస్:'** భారత భారతి 'పుత్తా పుల్లారెడ్డి సాహిత్యం పై వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28, మార్చి 1 తేదీల్లో కడప ఐఎంఏ హాల్‌లో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రారంభసమావేశానికి అధ్యక్షులుగా కేంద్రసాహిత్యఅకాడమీ అవార్డు గ్రహీతలు, ప్రసిద్ధ విమర్శకులు ఆచార్య రాచ పాలెం చంద్రశేఖర రెడ్డి, ముఖ్య అతిథిగా ప్రొద్దుటూరు శాసన సభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, విశిష్ట అతిథిగా డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బి జయరామిరెడ్డి, పుత్తా పుల్లారెడ్డి వ్యాఖ్యానం చేసిన శృంగార శాకుంతల గ్రంథ ఆవిష్కర్తగా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం(హైదరాబాద్) ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు, సమీక్షకులుగా ప్రసిద్ధఅవధాని డాక్టర్ మేడసాని మోహన్, మహాభారత విజ్ఞాన సరస్వంప్రత్యేకఉపన్యాసకులుగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు శలాక రఘునాథశర్మరానున్నారనిడాక్టర్‌పుత్తా బాలిరెడ్డి పర్యవేక్షణలో రెండు రోజులు జరిగే జాతీయ సదస్సులో పుత్తా పుల్లారెడ్డి రచించిన వివిధ గ్రంథాలపై 18 మంది పరిశోధకులు పత్ర సమర్పణలు చేస్తారన్నారు.

# నిరసన తెలియజేసే హక్కును కాలరాస్తున్న పోలీసులు

– ప్రజలపై పోలీసుల నిర్బంధాన్ని ప్రతిఘటిస్తాం : సిపిఎం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకునేందుకు కలెక్టరేటుకు వస్తే పోలీసులు ప్రజలను నిర్బంధిస్తూ అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, దీనిని సిపిఎం తీవ్రంగా ఖండిస్తోందని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించుకునేందుకు కలెక్టరేట్ వద్దకు వచ్చిన కార్మికులను పోలీసులు అడ్డుకొని ఇక్కడ ధర్నాలకు, నిరసనలకు అనుమతి లేదని, వెళ్ళిపోవాలంటూ హుకుం జారీ చేయడంతో సిపిఎం తీవ్రంగా పరిగణించింది. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ మదనపల్లె జిల్లా కేంద్రం అయిన తరువాత పోలీసులు తీరు చాలా దారుణంగా ఉందని దుయ్యబట్టారు. భావ ప్రకటన స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. ఈ హక్కుల్ని ప్రజలు వినియోగించే విధంగా, వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. మదనపల్లె పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ప్రజల గొంతును నొక్కుతున్నారన్నారని దీనిని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమ సమస్యల పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంటే, కార్మికులు, ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని నిరసనలు తెలియజేసేందుకు కలెక్టరేట్‌కువస్తుంటే పోలీసులు అనుమతి ఇవ్వకుండా నిర్బంధాలకు గురిచేయడం, కేసులు నమోదు చేస్తామని భయభ్రాంతులకు గురిచేస్తూ ప్రజల గొంతును నొక్కేయడం దుర్మార్గమన్నారు. ఇటీవల జిల్లాలో డ్రగ్స్ మాఫియా రెచ్చిపోతూ, మద్యం సేవిస్తూ రోడ్లపై దారుణంగా కొట్టుకుం టున్నారన్నారు. గంజాయి అమ్మకాలు విపరీతంగా పెరిగిపోవడంతో యువత చెడువ్యసనాలకు బానిసై దారణాలకు ఒడిగడుతున్నారన్నారు. పోలీసులు వాటిపై దృష్టి సారించి, గంజాయి, మత్తు పదార్థాలు, డ్రగ్స్ అరికట్టాలని హితవు పలికారు. అంతేకానీ ప్రజల గొంతునొక్కే ప్రయత్నం చేస్తే మానవ హక్కుల కమిషనుకు వెళ్తామన్నారు. అన్ని ప్రజా సంఘాలను కూడగట్టి ప్రజలను ఐక్యం చేసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. రక్షక భటులు ప్రజలకు రక్షణ కల్పించాలి కానీ అధికారులకు, నాయకులకు తొత్తులుగా వ్యవహరించకూడదని హితవు పలికారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు రామాంజులు, హరిశర్మ, లోకేష్, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దువ్వూరు మండలంలో నేడు 7099 మందికి పింఛన్లు పంపిణీ

3 కోట్ల2లక్షల54వేల 500 రూపాయలు – ఎంపీడీవో జె. సుబ్బారెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఒకరోజు పింఛన్లు ముందుగానే పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో సుబ్బారెడ్డి తెలిపారు. నేడు దువ్వూరు మండలంలో 7099 మందికి పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లుమండలఅభివృద్ధిఅధికారి సుబ్బారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దువ్వూరు మండలంలోని 15 గ్రామ సచివాలయాల యందు 7099మంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు మూడు కోట్ల రెండు లక్షల 54 వేల 500 రూపాయలు పంపిణీ చేసున్నట్లు ఎంపీడీవోసుబ్బారెడ్డితెలిపారు. 128 మంది సచివాలయ సిబ్బందితో నేడు శనివారం ఉదయం 7 గంటల నుంచి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. కావున మండలంలో పింఛన్దారులు ఇంటి వద్దనే ఉండి పింఛన్లు తీసుకోవలసినదిగా ఎంపీడీవో సూచించారు.

# బడ్జెట్ సమావేశాలలో బద్వేల్ నియోజకవర్గానికి మొండి చెయ్యి



- నిధులు కేటాయించకపోవడం దుర్మార్గం
- సోమశిల వెనుక జలాల కోసం గతంలో మీరు ఇచ్చిన జీవోకు నేడు కూటమి ప్రభుత్వం ఎందుకు నిధులు మంజూరు చేయలేదు
- బద్వేలు పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి
- సిపిఐ యమ్ యల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటిమెంబర్ ఎస్. చంద్రశేఖర్

**బద్వేల్ మేజర్ న్యూస్ :** శాసనసభ బడ్జెట్ తో కూడిన సమావేశాలలో బద్వేల్ నియోజకవర్గానికి ఒక రూపాయి కూడానిధులుకేటాయించకపోవడం దుర్మార్గమని సిపిఐ యమ్ యల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ అన్నారు శుక్రవారం స్థానిక భగవత్ సింగ్ నగర్ పార్టీకార్యాలయంలో జిల్లా కమిటీ మెంబర్ కే జకరయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014–19 సంవత్స రంలో సోమశిల వెనుక జలాలను ఒక టీఎంసీని బద్వేల్ ప్రాంతానికి ఆనాడు ఎన్నికల ముందుఆర్భాటంగా జీవో ఇచ్చి గత వైసిపి ప్రభుత్వంలో నిధులు విడుదల చేయలేదని గగ్గోలు పెట్టిన టిడిపి నేతలు నేడు వారి ప్రభుత్వమే అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ఇప్పటికే నాలుగుబడ్జెట్క్యాబినెట్ సమావేశాలు జరిగినప్పటికీ ఒక రూపాయి నిధులు కేటాయించకపోవడం బాధాకరమని అన్నారు సోమశిల వెనుక జలాల జీవో కొరకు 100 కోట్ల నిధులు కేటాయిస్తే గోపవరము అట్లూరు బద్వేలు సస్యశ్యామలం అవుతుందని నీటి కొరత ఉండదని వారన్నారు సోమశిల వెనుక జలాలను బద్వేలు పెద్ద చెరువుకు రప్పించి మినీ రిజర్వాయర్ గా ఏర్పాటు చేయాలని అదేవిధంగా వెలుగొండ నుండి కలసపాడు రాచెరువుకు ఒక టీఎంసీ నీరును ఏర్పాటు చేసి మినీ రిజర్వాయర్గా ప్రకటించాలని డిమాండ్ చేశారు బద్వేలు పెద్ద చెరువు కలసపాడు రాచెరువు మినీ రిజర్వాయర్గా తయారు చేయడం వలన బద్వేలు నియోజకవర్గం సస్యశ్యామల మవుతుందని కరువు వలసలు ఆగిపోతాయని వారన్నారు తక్షణమే కూటమి ప్రభుత్వానికి బద్వేలు నియోజకవర్గ రైతాంగం పట్ల ఏమాత్రం ప్రేమాభిమానాలు ఉన్న బద్వేలు పెద్ద చెరువు రాచెరువులకు టీఎంసీ నీళ్ళు కేటాయించి మినీ రిజర్వాయర్గా తయారు చేయాలని ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ ప్రాంతంలో దొరుకుతున్న ఎదురు బంకమట్టి లతో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఎన్నో ఏళ్లుగా ఈ నియోజకవర్గ ప్రజలు కలలుగంటున్న భాకరాపేట గిద్దలూరు బద్వేల్ మీదుగా రైలు మార్గం ఏర్పాటుకు ప్రభుత్వం ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఎంపీలు కృషి చేయాలని కోరారు అదేవిధంగా బద్వేల్ పట్టణానికి చుట్టూ నాలుగు మండలాలు ఉన్నాయని కనీసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక ఎయిడెడ్ కళాశాలకేపరి మితమవు తున్నారని తక్షణమే ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఐ యమ్ యల్ జిల్లా కమిటీ సభ్యులు కే జగయ్య జిల్లా కన్వీనర్ బి అనిల్ కుమార్ సిపిఐ ఎంఎల్ బద్వేలు ఏరియా కమిటీ సభ్యులు కే బాబు, జయరామరాజు, గంటా ,మహ బూబ్ బాషా, చంద్రపాల్, నారాయణ, రవికుమార్, గుర్రప్ప, తదితరులు పాల్గొన్నారు

# హోప్ హైస్కూల్ విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ



**మదనపల్లి రూరల్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బెటర్ లైఫ్ ఆయుర్వేద హాస్పిటల్ అధినేత డాక్టర్ వి.దివ్య తన జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక హోప్ హైస్కూల్‌లో విద్యార్థుల మధ్య సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని సుమారు రూ.8,000 విలువైన సైన్స్ కిట్లు మరియు వైట్ బోర్డులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దివ్య మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, ముఖ్యంగా విద్యార్థుల అభ్యాసానికి తోడ్పడే కార్యక్రమాలు చేపట్టడం అవసరమన్నారు. విద్యా ర్థుల్లో విజ్ఞానశక్తి పెంపొందించేందుకు ఈ విద్యా సామగ్రిని అందజేసినట్లు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల ప్రయోగాత్మకఅభ్యాసానికి సైన్స్ కిట్లు ఎంతో ఉపయోగపడతాయని, పాఠశాల అభివృద్ధికి ఇది తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం నీతాకుమారి, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు మునివెంకటప్ప, సునంద, దీప్తి, దినేష్ పాల్గొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు డాక్టర్ దివ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కృతజ్ఞతలు తెలిపారు

# ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతుకు ఆయిల్ పామ్‌పై అవగాహన కార్యక్రమం



**బద్వేల్ మేజర్ న్యూస్ :** కాశి నాయన మండలం కొండరాజుపల్లె రైతు సేవకేంద్రం పరిధిలో ఉద్యాన శాఖ ఆద్వర్యం లో శుక్రవారం ఆయిల్ పామ్ సాగులో సమగ్ర ఎరువుల యాజమాన్యం మరియు మామిడి లో ఫ్రూట్ కవర్స్ వాడకం అనే అంశం పైన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పోరుమామిళ్ల ఉద్యనాధికారి శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ మామిడి, దానిమ్మ, జామ లాంటి పండ్ల తోటలలో పండ్ల కవర్స్ వాడుకోవడం ద్వారా పండ్లను పండు ఈగ ద్వారా జరిగే నస్తాన్ని తగ్గించుకోవచ్చును . పండ్లను ఎండ వేడిమి, ఈదురు గాలులు , సూర్యరశ్మి వంటి వాటి నుండి రక్షించు కోవచ్చును. చీడ, పీడల నుండి రక్షించుకోవడం తద్వారా పురుగుమందుల ఖర్చును తగ్గించుకోవచ్చును. అలాగే పండ్ల రంగు, నాణ్యతా , పెరుగుట ద్వారా ఎగుమతికి దోహదపడ తాయి మరియు మార్కెట్ లో మంచి దరను పొందవచ్చునని తెలిపారు. మామిడికి ఈ ఫ్రూట్ కవర్స్ ఏకరికి దాదాపు 6000 కవర్స్ అవసరం అవుతీయని, కవరు ఒక్కొనటికి రూ.2.00 అయితే ఒక్క కవరికి రూ.1.00 ప్రభుత్వ రాయితీ పొందవచ్చునని తెలిపారు. కావున మామిడి పండించే రైతులు ఈ అవకాశం ను వాడుకోవాలని కోరారు. అలాగే అరటికి ఈ కవర్స్ కట్టుకొనే రైతులకు గెలలకు రూ. 5 .00 రాయితీ కాలదని తెలిపారు. అలాగే డ్రిప్ పరికాల అమరికతో పాటు ఈ సంవత్సరం నుండి మొబిల్ స్మార్ట్ ఫోన్ నే రిమోట్ గా వాడుకొని కంట్రోల్ చేసి, పొంతలకి నీటిని అందించే ఆటోమేషన్ సిస్టమ్ కి రాయితీ ఇవ్వడం జరుగుతుందని , రైతులు ఈ అవకాశం ను కు వాడుకోవాలని కోరారు. ఆటోమేషన్ సిస్టమ్ కి ఒక హెక్టరేకి రూ. 22,000 మరియు పెద్ద రైతులకి 18000 రాయితీ ఇవ్వడం జరుగుతుందని





తెలిపారు. అనంతరం ఆయిల్ పామ్ కంపెనీ సువేన ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రతినిధి కొండ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ లాంటి నూనె పంటలలో అదిక నూనె దిగుబడికి మెగ్నీసియం లాంటి సూక్ష్మ పోషకాల వాడకం చేయాలని, అలాగే బోరోన్ పోషక లోపం ఎక్కువగా గమనించినట్లు తెలిపారు. నైట్రోజన్, పొటాష్ తో పాటుగా జింక్ , బోరోన్ లాంటి సూక్ష్మ పోషకాలను అందివ్వాలని , వేరు వ్యవస్త దెబ్బడినకుండా దుక్కులు, అంతర కృషి చేపట్టాలని రైతులకు చూసించారు పంట తొలి దశలో వచ్చే పూ మొగ్గలను మూడు సంవత్సరాల వరకు తొలగించుట ద్వారా మొక్క పెరుగుదలకు సహాయపడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మైక్రోఇరిగేషన్ ఏరియా ఆఫీసర్ మహేష్ కుమార్, గ్రామ ఉద్యాన సహాయకులు ఉమా మహేశ్వరి , నీలవేణి , కోరమండల్ కంపెనీ ప్రతినిధి నర్సి రెడ్డి, మహేశ్వర రెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విధానపరమైన అంశాలకి జనగణన గణాంకాలే పునాది

– అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పష్టం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ విధానపరమైన అంశాలన్నింటికీ జనగణన గణాంకాలు బలమైన పునాది వంటివని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం మదనపల్లి పట్టణం పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా మరియు ఛార్జ్ స్థాయిఅధికారులకు జనగణన దశ-1,గృహ జాబితా,గృహ గణనపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి ప్రణాళికలకు జనగణన గణాంకాలు బలమైన పునాది వంటివని ఖచ్చితమైన,సమగ్రమైన,పారదర్శక సమాచార సేకరణ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు స్పష్టమైన దిశానిర్దేశం లభిస్తుందని తెలిపారు.జనగణన ప్రక్రియలో ప్రతి అధికారి అత్యంత బాధ్యతతో వ్యవహ రించాలని,ఇంటింటి సమాచారాన్ని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నమోదు చేయాలని ఆదేశించారు.సేకరించిన గణాంకాల ఆధారంగానే విద్య,వైద్యం, ఉపాధి, గృహనిర్మాణం,మౌలిక వసతుల ప్రణాళికలు రూపుదిద్దుకుంటాయని,ఆర్థిక సంఘాల నివేదికలు రాష్ట్రాలకు ఇచ్చే నిధులు వాటి అంశాలు కూడా జనగణ గణాంకాలపై ఆధారపడి ఉంటాయని పేర్కొన్నారు.జన గణన గణాంకాల ఆధారంగా నియోజక వర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), ఎమ్మెల్యే, లోక్‌సభ స్థానాల నిర్ణయం జరుగుతుందని,సంక్షేమ పథకాల రూపకల్పన,వ్యవసాయ భూముల విస్తీర్ణం, పారి శ్రామిక ఆస్తుల పన్నుల పరిమితులు,నీటి వనరుల లభ్యత,పారిశుద్ధ్య సమస్యలు వంటి అంశాలపై ప్రభుత్వ విధానాల రూపకల్పనలో జన గణన కీలక పాత్ర పోషిస్తుందన్నారు.కాబట్టిఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.భారతదేశంలో 1872 నుండి సంవత్సరాలుగా ప్రతి 10 ఏళ్లకు ఒకసారి జనగణన నిర్వహించడం జరుగుతుందని,2021లో నిర్వహించాల్సినసెన్సస్ కోవిడ్-19 మహమ్మారి కారణంగా వాయిదా పడగా,ప్రస్తుతం మళ్లీ సెన్సస్‌కు సంబంధించిన అన్ని కార్యాచరణలు ప్రారంభించబడ్డాయన్నారు.భారత ప్రభుత్వ హోమ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో డైరెక్టరేట్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా అమలు చేయబడుతోందన్నారు.ప్రారంభ దశలో ఒక నెలపాటు హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ చేపట్టడం జరుగుతుందని,ఈ ప్రక్రియలో ప్రతి 700 నుండి 800 జనాభాకు ఒక హౌస్ లిస్టింగ్ బ్లాక్‌గా విభజించి వివరాలు సేకరించడం జరుగుతుందని,ప్రతి హాబిటేషన్‌ను ఒక యూనిట్‌గా పరిగణించి సమగ్రంగా గృహాల లెక్కలు నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈసారి జనగణనలో ప్రత్యేకంగా సెల్ఫ్ ఇన్యూమరేషన్ విధానాన్ని ప్రవేశపెట్టడం ఒక ముఖ్యమైన అంశమని,ప్రజలు స్వయంగా మొబైల్ యాప్ లేదా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిందన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,డిఆర్‌ఓ మధుసూదన్ రావు,రాయచోటి మరియు పీలేరు ఆర్డీవో శ్రీనివాస్,ఏడి సర్వేయర్ భరత్ కుమార్, డిపిఓరాధమ్మ,జిఎస్ డబ్ల్యూఎస్‌శాఖ అధికారి లక్ష్మీపతి,ఆదిత్య ఇంజనీరింగ్‌కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి,అన్ని మండలాల తహశీ ల్దార్లు, ఎంపీడీవోలు,మున్సిపల్‌కమిషనర్లు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాతో నీటి ఎద్దడి

ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ సీమ జోనల్ అధ్యక్షులు రవిచంద్రన్



**కడప టౌన్ , మేజర్ న్యూస్:** సిద్ధవటం మండల పరిధిలోని లింగంపల్లి పంపు హౌస్ నుంచి నిత్యం ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక సిద్ధవటం మండల అధ్యక్షులు బత్తల శివకుమార్, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ విభాగం రాయలసీమ జోనల్ అధ్యక్షులు రవిచంద్రన్ లు తెలిపారు. శుక్రవారం కడప నగరంలో వారు మీడియాతో మాట్లాడుతూ గతంలో లింగంపల్లి పంప్ హౌస్ నుంచి ఇసుక అక్రమ రవాణా చేయకుండా గాడి కొట్టించడం జరిగిందన్నారు. అయితే లింగంపల్లి మాజీ సర్పంచ్ సింగంశెట్టి వెంకటేశ్వర్లు, సిద్దవటం తహశీల్దార్ ఆకుల తిరుమల బాబు తో మాట్లాడి గాడి పూడ్చి వేయడం జరిగిందన్నారు.నిత్యం 20 ట్రాక్టర్ల ద్వారా



అక్రమంగా ఇసుకనం తోలుకుంటున్నారని ఆరోపించారు. 2018-19 సంవత్సరంలో లింగంపల్లి లో ఇసుక అక్రమ రవాణా తో ఈ ప్రాంతానికి చెందిన వ్యవసాయ భూములు కోతకు గురయ్యాయనితెలిపారు. ఈ విషయాన్ని తమ సంఘం ద్వారా అధికారులకు విన్నవించగా భూములు కోతకు గురై కోల్పోయిన దళిత రైతులకు భూములు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయితే ఇంతవరకు కూడా వారికి ప్రత్యామ్నాయ భూములు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిద్ధవటం తహశీల్దార్ తిరుమల బాబు తమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో వెంకటేశ్వర్లు కు అన్ని విధాల సహకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ రవాణా పై ప్రశ్నిస్తే తనకు ఎమ్మార్వో పర్మిషన్ ఇచ్చారని వారు చెబుతున్నారని తెలిపారు.సిద్దవటం మండలంలో జంగాల పల్లె ఇసుక క్వారీ ఉందన్నారు. అనుమతి తీసుకుని అక్కడ నుంచి అవసరాల నిమిత్తం ఇసుక తోలుకొనాల్సి ఉన్నప్పటికీ లింగంపల్లి పంప్ హౌస్ నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని దుయ్యబట్టారు. కడపాయపల్లి,జగనన్న కాలనీ మధ్య సిసి రోడ్డు పనులకు సంబంధించి టెండర్లు వచ్చాయన్నారు. అయితే జంగాలపల్లి క్వారీ నుంచి అనుమతి తీసుకొని ఇసుక తోలుకుంటే ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.లింగంపల్లినుంచిఇసుక అక్రమంగా తరలించడంతో రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడితో పాటు సాగునీటి కొరత కూడా ఏర్పడే అవకాశం ఉందన్నారు. అంతే కాకుండా అక్కడి వ్యవసాయ భూములు కోతకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.కావున తక్షణమే లింగంపల్లి నుంచి జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా ను జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించి అడ్డుకట్ట వేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏపీ దళిత వేదిక నాయకులు బత్తల అంజి పాల్గొన్నారు

# పరిసరాల శుభ్రత- మన ఆరోగ్యానికి భద్రత

– పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వలన ఆరోగ్యంగా జీవించవచ్చు..

– మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** మనం నివసించే పరిసరా లను శుభ్రంగా ఉంచుకోవడం వలన ఆరోగ్యంగా జీవించవచ్చుఅనిమలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి తెలిపారు.బద్వేల్ మండలంలో, నందిపల్లి లో శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం జరిగింది. వైద్య సిబ్బంది ప్రతి ఇంటిని లార్వా, ఫీవర్ సర్వే నిర్వహించారు. దోమలు వ్యాప్తి చెందకుండా లార్వా ను ఏ విధంగా ఉంటుందో, లార్వాను ఎలా అంతమొందించాలో, నరసింహారెడ్డి మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్యలు వివరించడం జరిగింది. దోమల వలన చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా, బోదకాలు లాంటి ప్రమాదకరమైన జబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఎక్కడ అవసరమైతే అక్కడ మెడికల్ క్యాంపులను నిర్వహించి, ప్రజల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తున్నామన్నారు. ప్రత్యేకంగా కొళాయి పైపు లీకేజీ పై దృష్టి పెట్టమన్నారు. లీకేజీలు ఉన్నచోట పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి యుద్ధ ప్రాతిక పదిన తయారు చేయించి, స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జనార్దన్ రావు, సిహెచ్‌ఓ జోష్ణ, ఏఎన్ఎం రాములమ్మ, వైద్య సిబ్బంది లో పాల్గొన్నారు.



# ఏఐటీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ రెండవ మహాసభలను జయప్రదం చేయండి

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం రైల్వేకోడూరు పట్టణంలోఏఐటియూసి ఆటో యూనియన్ నాయకులుదేసయ్యఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశానికి హాజరైనటువంటి జిల్లా నాయకులు గంగాధర్ మాట్లాడుతూ తిరు పతి జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి ) అనుబంధం రెండవమహాసభలను మార్చి1వతేదీఆదివారం తిరుపతిలో జరుగుతాయని .రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఐదు మండలాలలో ఉన్నటువంటి ఆటో యూనియన్ నాయకులు కార్మికులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తిరుపతి జిల్లాలో రవాణా రంగంలో సుమారు లక్ష ఆటోలు ఉన్నాయని లక్ష 25 వేల ఆటో కార్మికులు ఉన్నారనిఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని. ఆటో మోటార్ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐఏర్పాటు చేయాలనిడిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆటో డ్రైవర్ కు 15 వేల రూపాయలు ఇవ్వాలని. ఆటో డ్రైవర్లకు 60 సంవత్సరాలు పైబడిన వారికి పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని. ప్రమాదకరంగా ఉన్న రోడ్లను బాగు చేసి ప్రమాదాలు నివారించాలని ఆటో రంగాన్ని పరిశ్రమగ గుర్తించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన జీ ఓ నంబర్ 21.31. వెంటనే రద్దు చేయాలని. ప్రధాన సెంటర్లలో ఆటోలకు పార్కింగ్‌స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు ఆటో కార్మికుల కుటు ంబాలకు హెల్త్ కార్డులు ఇచ్చి ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలి . పెట్రోల్ డీజిల్ పిఎన్జి గ్యాస్ ధరలను జీఎస్టీలోచేర్చాలని అధికధరలుతగ్గించిఆటో కార్మికుల ఆదు కోవాలనిఆటోకార్మికులకు వాహనాలు కొను గోలుకు 0 వడ్డీకే బ్యాంకు రుణాలు కల్పించాలిడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులుగంగయ్య,వెంకటేశ్వర్లు,భాస్కర్,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.






## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీల నిరసన

రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ : అంగన్వాడి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి - కూటమి నేతలు మాట నిలబెట్టుకోవాలి. మార్చి 2 విజయవాడ మహాధర్నాకు కదలి రండి - అంగన్వాడి సత్తా చాటాలి - ఏఐటీయూసీ, అంగన్వాడీ యూనియన్ నాయకులు పిలుపు ఇచ్చారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, మిగిలిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని - సెలవులు మంజూరు చేయాలి- గ్రాట్యూ టీ గైడ్లైన్స్ వెంటనే రూపొందించాలని తిరుపతి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్వాడీల నిరసన లో ఏఐటియుసి అన్నమయ్యజిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్ ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు మాదరాజు గంగాధర్ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే నాగరాజమ్మ ఎన్ సరోజనమ్మ సిపిఐ తిరుపతి ఉప కార్యదర్శి విజయవాడ చలపతి లు మాట్లాడుతూ మన రాష్ట్రంలో పేదగర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీవర్కర్లు, హెల్పర్లు, మినీవర్కర్లు, అనేక సేవలు అందిస్తున్నారనీ, అంగన్వాడీలకి వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం చేయాలని 2023 డిశంబర్లో 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె ముగింపు సందర్భంగా నేటి నాయకులు హామీ ఇచ్చి కూటమి ప్రభుత్వంగా ఏర్పడిన తరువాత కూడా అంగన్వాడీల వేతనాలు పెంచాలని అనేకమార్లు ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదని, 2024 మార్చిలో అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలుచేస్తామని జీఓ నెం.8 ఇచ్చారని అయితే నేటికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చట్టం అమలుచేయడానికి గైడ్లైన్స్ రూపొందించకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. 2025 డిశంబర్ తరువాత కొంత మంది రిటైర్మెంట్ అయ్యారని కొంత మంది సర్వీసులో ఉండి మరణించారని వారికి ఎటువంటి బెనిఫిట్ రావడంలేదని తెలిపారు. అంగన్వాడీ వర్కర్లకు సంక్షేమపథకాలు అమలుకావడంలేదనీ, హెల్పర్ల ప్రమోషన్లో రాజకీయ జోక్యం వలస అర్హులకు ప్రమోషన్లు కోల్పోతున్నారని దీనిని వెంటనే అరికట్టాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మదనపల్లె కేంద్రంగా తెరకెక్కిన తొలి సినిమా 'విధాత'

**- మార్చి 5న ఎపి,తెలంగాణ రాష్ట్రాల్లో విడుదలకు ముస్తాబు**

**- సినీ పరిశ్రమలో మదనపల్లెకు గుర్తింపు తీసుకొస్తున్న ఏబీసీ ప్రొడక్షన్**

**- చరిత్ర సృష్టించనున్న డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి**

మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె ముఖ్య కేంద్రం కేంద్రంగా తెరకెక్కిన 'విధాత' సినిమా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లో చరిత్ర సృష్టించడానికి సిద్ధమవుతోంది.మార్చి నెల 5వ తారీఖున సినిమా థియేటర్లలో వెండితెరపై విధాత చిత్ర నిర్మాత డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి నేరుగా విడుదల చేస్తున్నారు.ఇప్పటికే అన్ని ప్రదేశాలలో సినిమా థియేటర్లో ఎంపికను పూర్తి చేయడం జరిగిందని దర్శక నిర్మాతలు మణికంఠ రాజేంద్ర బాబు,డాక్టర్ భాస్కరాచారిలు స్పష్టం చేశారు.మదనపల్లె కేంద్రంగా కళామతల్లి ముద్దుబిడ్డలైన ప్రతిభ కలిగి,అనుభవం గడించిన సీనియర్ మరియు జూనియర్ కళాకారులను గుర్తించి చిత్రాన్ని నిర్మించడం జరిగింది.చలనచిత్రం నటుడుగా రాణించాలన్న ఆలోచనతో కొత్తగా చిత్ర నిర్మాణ రంగంలో అడుగుపెట్టిన అప్పినపల్లి భాస్కరాచారి ఏబిసి ప్రొడక్షన్స్ బ్యానర్ ను ఏర్పాటు చేసి,విధాత సినిమాను నిర్మించి అందులో కథానాయకుడు పాత్రను పోషించడంతోపాటు మదనపల్లె,బెంగుళూరు,హైదరాబాదు,విశాఖపట్నం తదితర ప్రాంతాల్లో సుమారు 60 రోజులకుపైగా షూటింగ్ చేశారు.ఈ చిత్రం కుటుంబ సమేతంగా అందరూ కలిసి చూసేందుకు ఆసక్తిగా ఉండటంతో పాటు,యువతను,సమాజాన్ని మేల్కొల్పే మంచి సందేశాత్మక చిత్రంగా ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టడం ఖాయమని సినీవర్గాలు ఇప్పటికే స్పష్టం చేసిన విషయం విధితమే.సినీ రంగంలోని ప్రముఖులు పెద్దలు ఆశీస్సులు ఈ చిత్ర నిర్మాణానికి పుష్కలంగా ఉండటంతో డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారికి ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు జాతీయ స్థాయిలో సంఘాలలో ఉన్న పదవులు ఈ చిత్రాన్ని క్షేత్ర స్థాయిలో ప్రేక్షకుల దగ్గరికి తీసుకువెళ్లడానికి దోహదపడింది.హైదరాబాద్ నగరానికే పరిమితమైన చలనచిత్ర పరిశ్రమలో ఏబీసీ బ్యానర్ ద్వారా మదనపల్లెకు గుర్తింపును తీసుకురావడంతో పాటు,మదనపల్లె కళాకారులకు చిత్ర నిర్మాణ రంగంలో మంచి గుర్తింపు తీసుకువచ్చే చిత్రంగా విధాత నిలుస్తుందనే గట్టి విశ్వాసంతో ఉన్నారు.చలన చిత్ర రంగంలో మొదటి చిత్రంతోనే చరిత్ర సృష్టించే విదంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తనకంటూ ప్రత్యేక గుర్తింపును అందుకున్నారంటే అతిశయోక్తి కాదు.




# తెలుగు విమర్శకుడు, రచయిత, అనువాదకుడు రాచమల్లు రామచంద్రారెడ్డి

## - నేడు రారా జయంతి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** రారాగా ప్రసిద్ధుడైన రామచంద్రారెడ్డి (ఫిబ్రవరి 28, 1922 - నవంబరు 25, 1988) బహుముఖ ప్రజ్ఞాశాలి. అతను తెలుగు సాహిత్యానికి తన విమర్శతో, అనువాదాలతో, పాత్రికేయ రచనలతో ఎంతో దోహదం చేశాడు.అతను రాసిన అనువాద సమస్యలు అనే గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.అతను రాసిన మరో ప్రసిద్ధ గ్రంథం 'సారస్వత వివేచన'. దీనికి రాష్ట్ర సాహిత్య అకాడెమీ బహుమతి లభించింది. మాస్కోలో ప్రగతి ప్రచురణాలయంలో తెలుగు అనువాదకునిగా ఆరేళ్ళు పనిచేసి ఎన్నో విలువైన గ్రంథాలను అనువదించాడు. కడప నుంచి 1968 - 1970 ల మధ్య వెలువడిన 'సంవేదన' త్రైమాసిక పత్రిక సంపాదకుడిగా తెలుగు సాహిత్య విమర్శకు ఒరవడి దిద్దాడు. 1959 - 1963 మధ్యకాలంలో కడప నుంచే 'సవ్యసాచి' అనే రాజకీయ పక్ష పత్రిక కూడా నడిపాడు. చలం, శ్రీశ్రీ, కొడవటిగంటి కుటుంబరావు (కొ.కు.), మహీధర రామమోహనరావు లాంటి రచయితలపైఅతను చేసిన మూల్యాంకనం లోతైనది.అతను వాదోపవాదాల్లో దిట్ట. అతను శ్రీశ్రీ 'క్రూరుడైన విమర్శకుడు' అన్నా నిజజీవితంలో రారా చాలా స్నేహశీలి.



### జీవిత విశేషాలు

వైఎస్ఆర్ కడప జిల్లా సింహాద్రిపురం మండలం పైడిపాలెం గ్రామంలో 1922, ఫిబ్రవరి 28 న జన్మించాడు. తల్లిదండ్రులు ఆదిలక్ష్మమ్మ, భయపు రెడ్డి. రారా వైఎస్ఆర్ జిల్లా పులివెందులలోని డిస్ట్రిక్ట్ బోర్డు హైస్కూల్లో చదువుకున్నాడు. ఇంటర్మీడియేట్ అనంతపురంలోని ఆనాటి దత్త మండలాల కాలేజీ (ఇప్పటి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల)లో చదివాడు. తర్వాత చెన్నై లోని గిండీ ఇంజినీరింగ్ కళాశాలలో చేరాడు కానీ 1941లో గాంధీజీ జైలులో చేపట్టిన నిరాహారదీక్షకు మద్దతుగా సమ్మె చేసినందుకు అతను, మరికొందరు విద్యార్థులను కళాశాలనుంచి బహిష్కరించారు. క్షమాపణ చెప్పినవారిని తిరిగిచేర్చుకున్నారు కానీ రారా, చంద్ర పుల్లారెడ్డి క్షమాపణ చెప్పడానికి నిరాకరించారు. 1944లో రారా విజయవాడనుంచి వెలువడే 'విశాలాంధ్ర దినపత్రికలో ఉపసంపాదకుడుగా చేరాడు. కానీ అక్కడ ఎక్కువ కాలం ఇమడలేక పోయాడు. తర్వాత కొండాపురం (వైఎస్ఆర్ జిల్లా)లో మకాం పెట్టి ఎర్రగడ్డ (ఉల్లిపాయ)ల వ్యాపారం చేశాడు. 1950ల నుంచి మార్క్సిజమ్ పట్ల మొగ్గు ఏర్పడింది. 1962 నాటికి కేతు విశ్వనాథరెడ్డి, నల్లపాటి రామప్ప నాయుడు, బంగోరె (బండి గోపాల రెడ్డి), ఉద్యోగరీత్యా కడపలో ఉండేవారు. వీరే కాకుండా నర్రెడ్డి శివరామిరెడ్డి, నంద్యాల నాగిరెడ్డి తదితరులంతా ప్రతి ఆదివారం రారా ఇంట్లో చేరి కావ్యపఠనం, సాహితీచర్చలు చేసేవారు. అలా ఆర్వీయార్, కేతు విశ్వనాథరెడ్డి, వై.సి.వి.రెడ్డి, కొత్తపల్లి రవిబాబు (ప్రజాసాహితి సంపాదకులు), తదితరులతో ఏర్పడిన సాన్నిహిత్యంతో సంవేదన పత్రిక ప్రారంభించాడు. ఇది యుగసాహితి ప్రచురణ. 1968 ఏప్రిల్ లో తొలి సంచిక విడుదలైంది. ఆవిష్కరణ సభ మార్చి 28 న శ్రీశ్రీ, కొ.కు. ల సమక్షంలో జరిగింది. మొత్తం వెలువడింది ఏడు సంచికలే అయినా అది చరిత్ర సృష్టించింది. 1970లలో ఆరేళ్లపాటు మాస్కోలో అనువాదకుడిగా పనిచేశాడు. తిరిగొచ్చిన తర్వాత కొన్నాళ్లపాటు ఈనాడు పత్రికకు సంపాదకీయాలు రాశాడు. కార్ల్ మార్క్స్, ఏంగెల్స్‌ల ముందూ అందరూ దిగదుడుపే నన్నది అతని ప్రగాఢ విశ్వాసం. కన్యాశుల్కం' గొప్ప నాటకమే అయినా అందులో ఒక పరిష్కారం లేదు, నాచ్ సమస్య నవ్వులపాలయ్యింది. వితంతు సమస్య అల్లరిపాలయ్యింది, సంస్కరణోద్యమం అభాసుపాలు అయ్యింది అంటారు. ఎవరికైనా జీవితం పట్ల ఒక తీవ్రమైన, నిరంతరమైన, పరిష్కారం సాధ్యం కాని అసంతృప్తి ఉన్నప్పుడే తాత్విక చిత్తవృత్తి ఏర్పడుతుందన్న భావాన్ని శ్రీశ్రీ గురించి వ్యక్తం చేశారు. పుట్టపర్తి నారాయణా చార్యులు వారితో వీరికి చిక్కని సాన్నిహిత్యం ఉండేది.. పుట్టపర్తి వారు వీణి గదాఘాతం నుంచీ తప్పించుకున్న వాణ్ణి బహుశా నేనొక్కణ్ణే నేమో అనేవారు నవ్వుతూ..

### సాహిత్య కృషి

రారా మార్క్సిజాన్ని సాహిత్యానికి అన్వయించి సాహిత్యానికున్న శక్తిని - సమాజాన్ని మార్చే శక్తిని విశదీకరించాడు. రాసినవి ఎక్కువ భాగం సమీక్షలే ఐనా గొప్ప విమర్శకుడిగా పేరు పొందాడు. పుస్తక సమీక్షలను ప్రామాణికమైన విమర్శవ్యాసాలుగా రూపొందించడం అతను ప్రత్యేకత. గియోర్గి లూకాచ్ అనే హంగేరియన్ సౌందర్య శాస్త్రవేత్త 'చారిత్రక నవల' అనే గ్రంథంలో చేసిన సూత్రీకరణల ఆధారంగా కొల్లాయి గట్టితేనేమి నవలను సమీక్షించాడు రారా. తెలుగులో ఇలాంటి విమర్శ అంతకు ముందు రాలేదు.

### కథలు

1957-59 మధ్యకాలంలో ఈయన రాసిన కథలు 1960లో అలసిన గుండెలు పేరిట పుస్తకరూపంలో వచ్చాయి. కావ్యచిత్ర అనే పెద్దకథ అతను మరణానంతరం సాహిత్యనేత్రం త్రైమాసిక పత్రికలో ప్రచురితమైంది. ఇవి కాక ఈయన సృజించిన బాలసాహిత్యం: చంద్రమండలం-శశిరేఖ, విక్రమార్కుని విడ్డూరం, అన్నం పెట్టని చదువు.

### ఇతర గ్రంథాలు

సారస్వత వివేచన, వ్యక్తి స్వాతంత్ర్యం - సమాజ శ్రేయస్సు

రారా లేఖలు, అనువాద సమస్యలు

### అనువాదాలు

మార్క్స్ ఎంగెల్స్ సంకలిత రచనలు, లెనిన్ సంకలిత రచనలు

పెట్టుబడిదారీ అర్థశాస్త్రం, గోర్కీ కథలు, చెహోవ్ కథలు మొదలైనవి.

### మరణం

చివరిదశలో ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడిన రారా 1988, నవంబరు 25 న కన్నుమూశాడు.

## లోపట్నూతల దోమల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు - సిహెచ్ఓ



లింగాల మేజర్ న్యూస్:లింగాల మండలంలోని లోపట్నూతల గ్రామంలో జాతీయ వెక్టర్ బోర్న్ కంట్రోల్ కార్యక్రమం (న్ వి బి సి పి ) భాగంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ( సి హెచ్ ఓ ) గ్రామాన్ని సందర్శించి దోమల పెంపకం ప్రాంతాలను గుర్తించి నిర్మూలన చర్యలు చేపట్టారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో నిల్వ నీటిని పరిశీలించి దోమల లార్వా ఉన్న ప్రదేశాలను గుర్తించారు. ఈ సందర్భంగా సి హెచ్ ఓ మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా ఐదు రకాల దోమలు ఉన్నట్లు తెలిపారు. వాటిలో అనోఫిలిస్ (అనొఫెల్స్ ), క్యులెక్స్ (చ్న?లెక్స్ ), ఏడిస్ ఆల్బోపిక్టస్ (ఏడ్స్ ఆల్బవపిక్చస్ -- టైగర్ వెక్టర్), మాన్సోనియిడ్స్ (మన్సూనోడ్స్ ) వంటి దోమలు ఉన్నాయని పేర్కొన్నారు. కొన్ని దోమలు శుభ్రమైన నీటిలో గుడ్లు పెడతాయని, మరికొన్ని మురికి నీటిలో పెరుగుతాయని తెలిపారు. అలాగే కొన్ని దోమలు రాత్రివేళ కుడుతాయని, మరికొన్ని పగటిపూట కుడుతాయని వివరించారు. శుభ్రమైన తాగునీటి వనరుల్లో దోమల లార్వా నివారణ కోసం టెమీఫోస్ (తెమెఫోస్ ) అబేట్ (అబాటే ) మందులు వినియోగించాలని సూచించారు. మురికి నీటిలో దోమల పెరుగుదలను అరికట్టేందుకు నీటి పైభాగంలో పలుచని పొరలా వ్యర్థ డీజిల్, పెట్రోలు, గ్రీస్ వంటి పదార్థాలు వేయడం ద్వారా ఆక్సిజన్ సరఫరా నిలిపివేయవచ్చని తెలిపారు. దీని వల్ల నీటి అడుగున ఉన్న లార్వాలకు ఆక్సిజన్ అందక వాటి పెరుగుదల ఆగిపోతుందని వివరించారు. గ్రామ ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చెత్తను సరైన విధంగా నిర్వహించాలని, దోమతెరలు ఉపయోగించాలని సి హెచ్ ఓ. సూచించారు. దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికున్గున్యా వంటి వ్యాధులను నివారించేందుకు అందరూ సహకరించాలని కోరారు.



## దినసరి మార్కెట్ బహిరంగ వేలంపాట వాయిదా

### - మునిసిపల్ కమిషనర్ రమాదేవి

బి.కొత్తకోట,మేజర్ న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని దినసరి మార్కెట్,ప్రైవేట్ బస్టాండ్ల, వారపు సంతకు శుక్రవారం నిర్వహించాల్సిన వేలం పాటను అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరిగిందని బి.కొత్తకోట మునిసిపల్ కమిషనర్ రమాదేవి పేర్కొన్నారు.తదుపరి తేదీలను త్వరలోనే వెల్లడిస్తామని వెల్లడించారు.దీంతో వేలంపాటకు ధరావత్తు చెల్లించినవారు నిరాశతో వెనుదిరిగారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ రాము, నగర పంచాయతీ ఆర్ఐ రెడ్డి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం గెలిచింది.. అన్యాయం ఓడింది

### - ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా



వేంపల్లె మేజర్ న్యూస్: ఆమ్ఆద్మీపార్టీ అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్ పై తప్పుడు కేసులకు సంబంధించి న్యాయం గెలిచిందని, బిజెపి నాయకుల అన్యాయం ఓడిందని ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక నాల్గు రోడ్ల కూడలి ప్రాంతంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దాదాపీర్, సభ్యులతో కలిసి పార్టీ జెండాను ఊపి కోర్టు తీర్పు పట్ల సంతోషాన్ని వ్యక్తపరిచారు. మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ నికార్సయిన నాయకత్వానికీ నిలువెత్తు నిదర్శనమన్నారు. కోర్టు తీర్పు కేంద్ర బిజెపికి చెంపపెట్టు అని, సిబిఐ, ఈడీ, ఎసిబి సంస్థలు కేజ్రీవాల్ కీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## తాళ్లపాకలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన

రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ : రాజంపేట మండలం తాళ్లపాక గ్రామంలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం గురించి అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కెనరా బ్యాంక్ మేనేజర్ సుబ్బరాయుడు మాట్లాడుతూ గ్రామంలో అందరూ బ్యాంకు సేవలు ఉపయోగించుకోవాలని, నామినేషన్ తప్పనిసరి అని తెలియజేశారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన పథకాల గురించి ఇన్సూరెన్స్ ల గురించి, వివిధ రకాల స్కీముల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం రాజంపేట ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ దేగల మహేశ్వర మాట్లాడుతూ సైబర్ నేరగాలతో జాగ్రత్తగా ఉండాలని బ్యాంకు అకౌంట్ వివరాలు వ్యక్తిగతం ఎవరికి తెలియనియకూడదఅన్నారు. రాజంపేట ఏపిఎం నాగార్జున నాయుడు పొదుపు పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు మహేశ్వర, నాగసుబ్బయ్య, ఓబులేసు , ఆనిమేటర్లు కళ్యాణి భారతి తదితరులు పాల్గొన్నారు.



# బాల్యవివాహాలు చేస్తే చట్టరీత్యా నేరం..



**పులివెందుల మేజర్ న్యూస్:** బాల్య వివాహాలు మరియు యుక్త వయస్సు లేదా త్వరగా గర్భధారణ పై నల్లపురెడ్డి పల్లె పిహెచ్సి ఎర్రబల్లి గ్రామంలో అవగాహన సదస్సు జరిగినది. ఈ సమావేశంలో రమణమ్మ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ గ్రామంలోని ప్రజలకి బాల్య వివాహం గురించి మాట్లాడుతూ ఒక బాలిక లేదా బాలుడు చదువు ఆపి త్వరగా పెళ్లి చేసుకోవడం వలన తల్లిదండ్రుల యొక్క భారాన్ని తగ్గించవచ్చు కానీ విద్య లేని పిల్లలకి జీవితము భారంగా ఉంటుందని, చేతిలో నైపుణ్యం లేనందువలన బాలిక/ బాలుడు ఆరోగ్య అభివృద్ధిపై దీర్ఘకాలిక తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని తెలిపారు.ఈ బాల్య వివాహం అనేది అమ్మాయి 19 సంవత్సరాల లోపు అబ్బాయి 21 సంవత్సరాలలోపు వారికి పెద్దవాళ్లు మరొకరితో వివాహం జరిపితే అది అనధికార వివాహం అవుతుంది . ఈ వివాహాన్ని చట్టం ఆమోదించదు,చట్టావిరుద్ధం మరియు యుక్త వయసులో అమ్మాయి 19 సంవత్సరాల లోపు గర్భము దాల్చడం వలన ఆమె జీవితం ప్రమాదంలో పడుతుంది, 21 సంవత్సరముల వరకు ఆడవారి శరీరం గర్భం దాల్చడానికి సిద్ధముగా ఉండదు, యుక్త వయసులో వివాహం చేసుకోవడం వలన వెంటనే గర్భము దాల్చి, నిరాశ,ఆందోళన లేదా ఆత్మహత్య ఆలోచనల వంటి మానసిక ఆరోగ్య సమస్యలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు లేదా రక్తహీనత, మాతృ మరణాలు సంభవిస్తాయి అలాగే పుట్టిన బిడ్డలు తక్కువ బరువుతో పుట్టడం నెలలు నిండక పుట్టడం పిల్లలకి పుట్టుకతో వచ్చే లోపాలు, పోషకాహార లోపము మరియు శిశుమరణాలు లాంటి తీవ్రమైన సమస్యలు వస్తాయి. అందువలన యుక్త వయసులో 21 సంవత్సరాలకు ముందే పెళ్లి చేసుకోకూడదు ఒకవేళ వివాహం జరిగితే అబ్బాయి కండోమ్ వాడాలి లేదా అమ్మాయి నోటిలో వేసుకునే మందులు లేదా అత్యవసర గర్భ నిరోధక మాత్రలు ఆరోగ్య కార్యకర్త ద్వారా తీసుకొని సురక్షితమైన లైంగిక చర్యలో పాల్గొనడం వలన గర్భధారణను ఆపవచ్చు. ఒకవేళ 19 సంవత్సరాల లోపే గర్భము ధరిస్తే అమ్మాయి వారి తల్లిదండ్రులకు లేదా నమ్మకం కలిగిన టీచర్ కి తెలియజేయడం వలన కొన్ని షరతుల ప్రకారం చట్ట ప్రకారం అబార్షన్ చేసే అవకాశం ఉందని తెలిపారు. మరియు ఆశా కార్యకర్తలకి ఆరోగ్య కార్యకర్తలకు కిల్కారీ కాల్స్ యొక్క ఉపయోగాల గురించి తెలియజేశారు ఈ సమావేశంలో నల్లపురెడ్డి పల్లె ఆరోగ్య సిబ్బంది,ఆశా లు అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్ కృష్ణవేణి పాల్గొన్నారు.

## ఇప్పట్ల గురుకుల పాఠశాలలో హెచ్‌పీవీ టీకా అవగాహన

### - డాక్టర్ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో బాలికలకు ఉచిత టీకాలు



లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలంలోని ఇప్పట్ల గురుకుల పాఠశాలను లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రసన్నకుమార్ సందర్శించి కౌమార దశ బాలికలకు 'హెచ్‌పీవీ' ( హెచ్ పి వి ) టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈ నెల 28వ తేదీన దేశవ్యాప్తంగా 14--15 ఏళ్ల బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకా పంపిణీ చేయనున్నట్లు వివరించారు. దేశంలో మహిళలను ప్రభావితం చేస్తున్న ప్రధాన వ్యాధుల్లో సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) ఒకటిగా ఉందని, దీనికి కారణమయ్యే హ్యూమన్ పాపిలోమా వైరస్ ( హెచ్ పి వి ) నుండి రక్షణ పొందేందుకు ఈ టీకా ఎంతో ఉపయోగకరమని వైద్యులు తెలిపారు. చిన్న వయస్సులోనే టీకా తీసుకోవడం వల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి, భవిష్యత్తులో సర్వైకల్ క్యాన్సర్ ముప్పు గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ స్థాయిలో నరేంద్ర మోడీ 28-02-2026న ప్రారంభించనుండగా, ఆంధ్రప్రదేశ్‌లో న్ . చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. దశలవారీగా అర్హులైన బాలికలకు టీకా అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ అవగాహన కార్యక్రమంలో లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రసన్నకుమార్ గారు, ఇప్పట్ల ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం సిహెచ్ఓ చందన శశివాల, మెయిన్ దీవెనమ్మ, ఆశా కార్యకర్త పద్మావతి, స్కూల్ ప్రిన్సిపల్ మేడం మరియు సిబ్బంది పాల్గొన్నారు. బాలికలు మరియు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని టీకా తీసుకోవాలని వైద్యులు సూచించారు.

## విస్తృతంగా టిబి ముక్త్ పంచాయతీ రికార్డుల పరిశీలన

### - హాజరైన జిల్లా టీబి, లెప్రసీ అధికారిణి డాక్టర్ రాధిక



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లిలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం నేషనల్ టిబి ఎలిమినేషన్ ప్రోగ్రాం (ఎన్.టి.ఈ.పి) ఆధ్వర్యంలో అమలవుతున్న టిబి ముక్త్ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విస్తృత స్థాయి రికార్డు పరిశీలన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా టీబి మరియు లెప్రసీ అధికారిణి డాక్టర్ రాధిక,ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ రమేష్ బాబు,డాక్టర్ శ్రీధర్ కలిసి మదనపల్లె మరియు వాయల్పాడు టీబి యూనిట్ల పరిధిలో ఎంపికైన గ్రామ పంచాయతీలను సంబదించిన రికార్డులను తనిఖీలు చేసారు.ఈ సందర్భంగా టిబి సస్పెక్ట్ రిజిస్టర్,ల్యాబ్ రికార్డులు,ట్రీట్మెంట్ రిజిస్టర్,నిక్షయ్ పోర్టల్‌లో నమోదైన కేసుల వివరాలు,2025 సంవత్సరానికి సంబంధించిన నోటిఫైడ్ టిబి రోగుల ఫాలోఅప్ ఎంట్రీలను సమగ్రంగా పరిశీలించారు.పంచాయతీ స్థాయి డేటాను ఆశా,ఏఎన్ఎం,సీహెచ్ఓ రికార్డులతో సరిపోల్చి ఖచ్చితత్వాన్ని నిర్ధారించడం జరిగింది.అదనంగా కాంటాక్ట్ ట్రేసింగ్,ఐపీటి అమలు,డిఫరెన్షియేటెడ్ టిబి కేర్ సేవల పురోగతి,జియో ట్యాగింగ్ వివరాలు మరియు నిక్షయ్ పోషణ యోజన (డిబిటి) లబ్ధి స్థితిని సమీక్షించడం జరిగింది.ఈ సందర్భంగా అవసరమైన చోట్ల టిబి రోగులతో ప్రత్యక్షంగా లేదా టెలిఫోన్ ద్వారా మాట్లాడి చికిత్స కొనసాగిస్తున్నారా లేదా పేషంట్లను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతు అన్నమయ్య జిల్లాలో టిబి ముక్త్ పంచాయతీ కార్యక్రమం సమర్థవంతంగా అమలవుతున్నదని నిర్ధారించుట కొరకు,డేటా నాణ్యతను మెరుగు పరచుట కొరకు మరియు లోపాలు ఉన్నచో తక్షణమే సరిదిద్దుట లక్ష్యంగా ఈ పరిశీలన నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు.టిబి నిర్మూలన లక్ష్య సాధనకు ఆరోగ్య శాఖ పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీబి సూపర్వైజర్ శ్రీనివాసులు,ప్రోగ్రామ్ కో - ఆర్డినేటర్ చెన్నారెడ్డి, మదనపల్లి, వాయల్పాడు టీబి యూనిట్ పరిధిలో గల టీబి సిబ్బంది, మిడ్ లెవల్ హెల్త్ వర్కర్లు,ఆరోగ్య కార్యకర్తలు,సూపర్వైజర్లు పాల్గొన్నారు.



# 11వ బెటాలియన్ హైస్కూల్ విద్యార్థులు

## – విజ్ఞాన విహారయాత్ర

సిద్ధవటం మేజర్ న్యూస్ : 11వ బెటాలియన్ హైస్కూల్ విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రకు ఈరోజు ఉదయం పాఠశాలలోని ఒకేషనల్ టీచర్స్ ఆధ్వర్యంలో ఇతరఉపాధ్యాయుల సహకారంతో పిల్లలందరిని అక్షన్వెంట్ వెటర్నరీ మెరిసిన్ ప్రొడక్షన్ యూనిట్, ఊటుకూరుని సందర్శించడం జరిగింది. అక్కడ జంతువుల కోసం తయారు చేసే మందుల గురించి మరియు స్టెరిలైజేషన్ ప్రాసెస్ గురించి క్షుణ్ణంగా తెలుసుకోవడం జరిగింది తర్వాత కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు నందు ప్రయోగశాలని సందర్శించడం జరిగింది అక్కడ భూసార పరీక్షలు మరియు మట్టిలోని రంగుల నమూనాలను తెలుసుకోవడం జరిగింది అక్కడ సందర్శనార్థం ఉంచినటువంటి ఆహార పంటలలోని రకరకాల వంగడాలను చూడటం జరిగింది.. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులకు విజ్ఞానంతో పాటు వినోదాన్ని కూడా అందించడం జరిగింది పిల్లలు చాలా శ్రద్ధగా అన్ని విషయాలను గమనించి అవసరమైన ముఖ్యమైన విషయాలని అందరూ కూడా నోట్ చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కడప జిల్లా జి సి డి ఓ దార్ల రూత్ ఆరోగ్య మేరీ , కడప జిల్లా కోఆర్డినేటర్ ఆర్ సునీల్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతులూరయ్య ఉపాధ్యాయులు జి సమీర్ బాష, కే నరసింహులు, జి సుమతి ఆర్ట్ టీచర్ ఎం చంద్రశేఖర్ , ఒకేషనల్ టీచర్స్ జేవి హేమంత్, ఎస్ మౌలాలి పాల్గొన్నారు.

# విజయభారతి పాఠశాలలో ఆకట్టుకున్న ఏఐ సమ్మిట్

## – ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

## – కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

మదనపల్లె,మేజర్ న్యూస్ : బారత ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో ఇటీవల నిర్వహించిన ఆర్టిఫిషియల్ సమ్మిట్ (ఏ.ఐ)ని స్ఫూర్తిని తీసుకొని అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణం,సొసైటీ కాలనీ నందుగల విజయభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు శుక్రవారం ఏ.ఐ సమ్మిట్ నిర్వహించారు.కరస్పాండెంట్ డాక్టర్ నల్లుస్వామి సేతు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమ్మిట్ నందు విద్యార్థులు స్వయంగా ప్రాజెక్టులు రూపొందించి ప్రదర్శించారు.ఈ సందర్భంగా సేతు మాట్లాడుతూ మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు మారాలని,ప్రతి యంత్రం రూపకల్పన వెనుక విలువలతో కూడిన మానవుడు ఉండాలన్నారు.విజ్ఞానం ప్రజల శ్రేయస్సు,మానవ అభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలని సూచించారు.సమాజంలోని అట్టడుగు వర్గాలకు సైతం విజ్ఞానం అందించేలా విద్యార్థులు నైతిక విలువలు కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హంద్రీ – నీవా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజగోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిఫిషియల్ రంగాన్ని ఎంతో ప్రోత్సహిస్తోందని,ఏపీ రాజధాని అమరావతిలో త్వరలో ఏఐ యూనివర్సిటీ రాబోతోందని,విద్యార్థులు టెక్నాలజీని ఉపయోగించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు.చివరి గా బిజెపి నాయకుడు అజ్మతుల్లా ఖాన్ మాట్లాడుతూ భవిష్యత్తు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ రంగానిదేనన్నారు.ఈ రంగంలో పుష్కలమైన అవకాశాలు ఉంటాయని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నిశ్చిత సేతు,ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.



# జనసేన"ఉద్యమి" సభ్యత్వం విజయవంతం చేద్దాం..

## రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కళ్యాణం శ్రీనివాసులు...

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం "ఉద్యమి" పేరుతో జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ కార్యక్రమం ఉద్యమంలా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, మరియు ఉద్యమి కార్యక్రమ సమన్వయ కర్త కళ్యాణం శివ శ్రీనివాసురావు , రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అధికారి కృష్ణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం జనసేన పార్టీ తంబళ్లపల్లె నియోజకవర్గ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సాయినాథ్ మాట్లాడుతూ జనసేన పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన కార్యకర్తలు, అభిమానుల సంక్షేమం కోసం క్షేత్రస్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా జనసేన "ఉద్యమి" సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపట్టినట్లు కార్యకర్తలకు వివరించారు.జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఉద్యమి సభ్యత్వ ఉద్యమాన్ని ప్రారంభించి పార్టీ కార్యకర్తల కోసం తన సొంత నిధులు రెండు కోట్ల రూపాయలు చెల్లించి పార్టీ కార్యకర్తలకు ఆదుకోవడం కోసం పెద్దపీట వేశారని పేర్కొన్నారు. ఆకస్మిక ప్రమాదాల్లో మృతి చెందిన వారికి ప్రమాద బీమా,అనారోగ్యంతో ఉన్నవారికి "ఉద్యమి" సభ్యత్వంతో ఆదుకోవడం జరుగుతుందని, సభ్యత్వం చేపట్టిన వారికి




గుర్తించి గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు జనసేన పార్టీలో ఉన్నత పదవుల్లో అవకాశం కల్పించుకున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీలో గుర్తింపు పొందిన వారికి రాజకీయ శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి వారి భవిష్యత్తుకు బాటలు వేసి నాయకులు, సాధకులుగా తీర్చిదిద్దడమే జనసేన పార్టీ లక్ష్యమని ఆయన అన్నారు.అంతకు ముందు జనసేన పార్టీ ప్రోగ్రామింగ్ కమిటీ చైర్మన్,ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్లు కె కె గారికి గణ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ చెక్కిలాల బాబు, అమర్, కొప్పల రమేష్ బాబు, నియోజకవర్గంలోని ఆరు మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు ,కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గౌతమి మహిళా కళాశాలలో ఉద్యోగ ఉపాధి మేళా

## – స్వామి వివేకానంద ఇన్స్టిట్యూషన్స్ అండ్ యోగ ఫౌండేషన్ చైర్పర్సన్ తేజస్విని రెడ్డి

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : తెలుగు ప్రభ: నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే స్వామి వివేకానంద ఇన్స్టిట్యూషన్స్ అండ్ యోగా ఫౌండేషన్ లక్ష్యమని చైర్పర్సన్ తేజస్విని రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాల మరియు స్వామి వివేకానంద ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ స్వామి వివేకానంద ఇన్స్టిట్యూషన్స్ అండ్ యోగ ఫౌండేషన్ ద్వారా పలు రకాలుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా కెరియర్ సెక్టార్ కింద ఎంతోకాలంగా తెలుగు రాష్ట్రాలలో నిరుద్యోగ యువతీ యువకులకు మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించామని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రొద్దుటూరు గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేశామన్నారు. దీనికి సహకరించిన కళాశాల డైరెక్టర్లు నాగూరు, శైలుష గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అడిగిన తక్షణమే అన్ని ఏర్పాట్లు చేసిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానంగా ప్రతి జాబ్ డ్రైవ్ లో కనీసం వందమందికి ఉద్యోగం ఉపాధి కల్పించాలని. కళాశాల డైరెక్టర్ నాగూరు మాట్లాడుతూ స్వామి వివేకానంద ఇన్స్టిట్యూషన్స్ అండ్ యోగ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఎన్నో మెగా మేళాలు నిర్వహించారని అందులో భాగంగా నేడు గౌతమి కళాశాలలో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ అవకాశాన్ని ప్రొద్దుటూరు పట్టణం మరియు పరిసర ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరో డైరెక్టర్ శైలుషా మాట్లాడుతూ ఐటి నా నైటీ ఫార్మా బ్యాంకింగ్ డిజిటల్ మార్కెటింగ్ లాంటి రంగాలలో సుమారు 17 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొనడం అభినందనీయమన్నారు ప్రధానంగా ఐటీ లో క్యాబ్ జెమిని



కాన్సెంట్రిక్స్ లాంటి ప్రముఖ కంపెనీలు పాల్గొనగా నా నైటీ టాటా ఎలక్ట్రానిక్స్ కాన్సెంట్రిక్స్ ఫాక్స్ కాన్ అలోరిక కియా లాంటి ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి అన్నారు. ఫార్మా రంగంలో డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీ భారత్ బయో టెక్ కంపెనీలు పాల్గొనగా బ్యాంకింగ్ లో ఎస్బిఐ యాక్సిస్ బ్యాంకు డిజిటల్ మార్కెటింగ్ లో ప్యూర్ ప్యారేట్ లాంటి ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు ఈ సందర్భంగా ఆయా కంపెనీల ప్రతినిధులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు సుమారు 700కు పైగా పాల్గొనగా 256 మంది పలు ఉద్యోగాలకు ఎందుకైనట్లు కళాశాల ప్లేస్మెంట్ ఇంచార్జ్ సురేంద్రనాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ స్వామి వివేకానంద ఇన్స్టిట్యూట్ అండ్ యోగ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి క్యాంపస్ డైరెక్టర్ గణేష్ కోఆర్డినేటర్ మునిశేఖర్ రెడ్డి చీఫ్ గెస్ట్ ఇంద్రమ్మ వైజాగ్ హెడ్ సూర్య, డిప్లమా ప్రిన్సిపల్ ప్రకాశరావు వివిధ విభాగ అధిపతులు నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో అగ్నిప్రమాదం జరిగితే ఇలా చేయాలి

ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ : ఆసుపత్రులలో అనుకోకుండా అగ్ని ప్రమాదం సంభవిస్తే అక్కడి పరికరాలతో ఎలా రక్షణ పొందాలి అనే అంశంపై ప్రొద్దుటూరు పట్టణములోని కళ్యాణి కిడ్నీ కేర్ హాస్పిటల్, హారిక హాస్పిటల్ వైద్యులు మరియు సిబ్బందికి కడప జిల్లా అగ్నిమాపక అధికారి శరత్ బాబు , ప్రొద్దుటూరు సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి పాలగిరి బసివిరెడ్డి ఆసుపత్రిలో ఉన్న అగ్నిమాపక పరికరాలను ఎలా ఉపయోగించాలో శుక్రవారం అవగాహన కలిగించి మాక్ డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ అంటే అగ్నిప్రమాదాలు, భూకంపాలు, బాంబు దాడులు లేదా ఇతర విపత్తులు సంభవించినప్పుడు ఎలా ప్రతిస్పందించాలో, ప్రజలను ఎలా రక్షించాలో నేర్పే ఒక నకలు అభ్యాస ప్రక్రియ అని బసివిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ డాక్టర్స్ నరేంద్ర రెడ్డి, డాక్టర్ రమేష్ వారి సిబ్బంది పాల్గొన్నారు.





# జేఏసీ ఛైర్మన్‌గా జె.రామ సుబ్బయ్య యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక

ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్ : ఏపీ ఎన్జీవో ప్రొద్దుటూరు తాలూకా జెఏసి చైర్మన్ గా జె రామ సుబ్బయ్య యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర, జిల్లా జేఏసీ ఆదేశాను సారం ప్రొద్దుటూరు ఎన్జీజీవోస్ హోం నందు తాలూకా జేఏసీ కార్యవర్గ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ఆర్టీసీ ఉద్యోగులు, పెన్షనర్లు, నాల్గవ తరగతి ఉద్యోగులు మరియు సచివాలయ ఉద్యోగులు పాల్గొని ఉద్యోగుల సమస్యల పైన చర్చించారు. ఈ చర్చలో పిఆర్సి కమిషన్ను వెంటనే నియమించాలని, పెండింగ్ డీఏ మరియు సరెండర్ లీవ్ బకాయిలను మంజూరు చేసే విధంగా రాష్ట్ర జేఏసీ, జిల్లా జెఏసి నాయకత్వానికి ఈ వేదిక ద్వారా కోరారు. సమావేశంలో పాల్గొన్న నాయకులు అందరూ ఐఖ్యతతో స్పందించి రాష్ట్ర జెఏసి ఛైర్మెన్ ఏ. విద్యా సాగర్ కి మరియు సెక్రటరీ జనరల్ యన్. ప్రసాద్ కి, జిల్లా జెఏసి చైర్మన్ బి.శ్రీనివాసులు, జెఏసి సెక్రటరీ జనరల్ పి.మహేష్ బాబు నాయకత్వంలో ఆర్థికపరమైన మరియు ఆర్థికేతర అంశాలను సాధించుకొనే దిశగా ముందుకు వెళ్ళగలమని తెలియజేశారు. తాలూకా జేఏసీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ప్రొద్దుటూరు తాలూకా జేఏసీ చైర్మన్ గా జె.రామసుబ్బయ్య యాదవ్, కన్వీనర్ గా ఇ. ప్రమీల, కో-ఛైర్మెన్స్ ఎస్టియు డి. సలీం , ఎపిటిఎఫ్ వి వి.శ్రీనివాసుల రెడ్డి, డి .గోపాల్, ఆర్టీసీ బి. దస్తగిరి రెడ్డి, రవీంద్రుడు, పిఆర్టియు రమణ, , కో - కన్వీనర్స్ సి .సదాశివయ్య, కె.ఓంకార్ , డి వేణు గోపాల్ రెడ్డి. సుబ్బారెడ్డి, యం.విజయ, జెఏసి ఛైర్మన్ మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన అన్ని ఉద్యోగ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఉద్యోగులకు రావలసిన డిమాండ్స్ మీద నిరంతరం జెఏసి ద్వారా పోరాటం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ వరప్రసాద్, సచివాలయం ప్రెసిడెంట్ కె. పేరయ్య, మహిళా విభాగం ఛైర్మన్ అరుణ దేవి, కన్వీనర్ యన్. విజయేశ్వరి, ఉద్యోగులు, పెన్షనర్స్ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి సమక్షంలో ధనయాదవ్ జన్మదిన వేడుకలు

## - శుభాకాంక్షలు తెలిపిన టిడిపి,తెలుగు యువత నాయకులు

మదనపల్లె,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో తెలుగు యువత రూరల్ మండల అధ్యక్షుడు ధన యాదవ్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం అన్నమయ్య సర్కిల్ నందు గల పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి,శాలువాతో సత్కరించి ధనకు దొమ్మలపాటి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ధన యాదవ్ అందించిన సేవలు అమూల్యమన్నారు.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలవడమే కాకుండా పార్టీ కార్యక్రమాల నిర్వహణలో ఎల్లప్పుడూ ముందుంటారన్నారు.ఆయన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం ఇటీవల తెలుగు యువత రూరల్ మండల అధ్యక్షుడిగా నియమించడం శుభపరిణామమన్నారు.పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు.కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలమని ఆయన స్పష్టం చేశారు.టిడిపిలో చురుకైన యువనేతగా గుర్తింపు తెచ్చుకున్న ధన యాదవ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు సీతప్ప,కాశీ శ్రీరామ్ వాల్మీకీ,ప్రభాకర్,కలిశం ప్రకాష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి పార్లమెంటు కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు

## - రాజంపేట పార్లమెంటు ప్రదాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్

## - పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా ప్రచార రథం ప్రారంభం

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు కార్యాలయం ఎదుట ప్రచార రథం ప్రారంభించారు. మార్చి 2వ తేదీన జరిగే పార్లమెంటు పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీలోని 41 మంది ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రదాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్ పిలుపునిచ్చారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు సూచనలతో రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం ప్రారంభమైందని తెలియజేశారు.గ్రామస్థాయి నుంచి కార్యకర్తలు,నాయకులు విస్తృతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాదెళ్ల అరుణ్ తేజ,రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సూదిళ్ల సుధాకర్,మదనపల్లె ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షుడు నాగుర్ వలి (షో ఆఫ్ శీను),రాజంపేట



పార్లమెంటు అధికార ప్రతినిధి ఎస్.ఎం.రఫీ,మదనపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ముద్దుకృష్ణ నాయుడువతోపాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుస్తక పఠనం ప్రపంచ జ్ఞానాన్ని అందిస్తుంది

## - వందమంది మిత్రులు కన్నా ఒక పుస్తకం మిన్న

## - బిటి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాఘవరెడ్డి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : విశాలాంధ్ర సంచారక పుస్తకాలయాన్ని పట్టణంలో శుక్రవారం బిటి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మలిగి రాఘవ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ గతిని మార్చింది పుస్తకమేనని,ప్రపంచ వ్యాప్తంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని శిఖరాగ్రానికి చేర్చింది పుస్తకం మాత్రమేనని,మానవ సమాజంలో విప్లాత్మక మార్పులు తెచ్చింది పుస్తకమే అని,పుస్తక పఠనం నేటి యువతకు చాలా అవసరమన్నారు.నేటి యువత అధ్యయనం పెంచుకోని ప్రపంచ జ్ఞానాన్ని ఒడిసి పట్టుకోవాలని,అధ్యయనం ద్వారానే వ్యక్తి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు.వందమంది మిత్రుల కన్నా ఒక పుస్తకం మిన్న అని,ప్రపంచ జ్ఞానాన్ని అందించేది పుస్తకము మాత్రమేనని,ప్రపంచ మానవాళికి దిక్సూచి పుస్తకమే అన్నారు. అధ్యయనం ద్వారానే నేటి యువత అత్యున్నత శిఖరాలకు ఎదుగుతున్నారని,అధ్యయనానికి అంతరాలు,ఖండాలు లేవని ఈ భూప్రపంచంలో ఎక్కడికైనా దారి చూపేది కేవలం పుస్తకం అధ్యయనం మాత్రమేనన్నారు.నేటి యువత అధ్యయనాన్ని పెంపొందించుకుని,ఒక మంచి సమాజస్తాపనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ,నియోజకవర్గం కార్యదర్శి కె.మురళి, తిరుమల, దేవ, మస్తాన్, రాధ,జానకమ్మ,ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.

# విజయలక్ష్మిని పరామర్శించిన రెడ్యం



ఖాజీపేట మేజర్ న్యూస్ : ఖాజీపేట మండలం పత్తూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సీపీ జిల్లా కార్యదర్శి ముత్తూరు వెంకటసుబ్బయ్య కుమార్తె రామ విజయలక్ష్మి ప్రస్తుతం కడప నగరంలోని శీలం హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు.ఈ సందర్భంగా వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి విజయలక్ష్మిని పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత వైద్యుడు డాక్టర్ సుబ్బరాయుడితో మాట్లాడి, మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్, వైయస్సార్ సీపీ నేత, ఆర్ట్స్ కాలేజీ మాజీ చైర్మన్ మద్దిక నాగేశ్వరరెడ్డి, వైయస్సార్ సీపీ యువజన విభాగం మండల అధ్యక్షుడు ముత్తూరు రమణ, వైయస్సార్ సీపీ నేతలు కూన నాగిరెడ్డి, నగిరి కాశీశ్వర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో 30 కుటుంబాలు చేరికలు

పుల్లంపేట మేజర్ న్యూస్ : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయి. మండల కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీరాములపేట గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమా నికి రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ గోశాల దేవి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరిగాళ్ల శాంతయ్య, మండల అధ్యక్షుడు సిగమాల రమేష్ ఆధ్వర్యం వహించారు. పార్టీలో చేరిన వారిలో చప్పిడి గురవయ్య, చప్పిడి లక్ష్మీదేవి, చప్పిడి దేవి, ముద్దిని వెంకటమ్మ, కత్తి గంగాధర్, కత్తి సుజాత, చప్పిడి లలిత, చప్పిడి సుబ్బయ్య, చప్పిడి సుబ్బమ్మ, చప్పిడి వెంకటయ్య, చప్పిడి ప్రమీల, కత్తి రాములమ్మ, ముద్దిని వెంకటేష్, దేగల రమణ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు శాంతయ్య మాట్లాడుతూ, 2029లో కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే తమ లక్ష్యమని



తెలిపారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేస్తామని పేర్కొన్నారు. త్వరలోనే మరిన్ని సభ్యత్వ కార్యక్రమాలు చేపట్టి పెద్దఎత్తున చేరికలు చేపడతామని నాయకులు వెల్లడించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## టూటౌన్ ఎస్.ఐగా బాధ్యతలు చేపట్టిన నాగేశ్వరరావు



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె టూటౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టరుగా నాగేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్.ఐ రహీముల్లా మదనపల్లి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషనుకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో చౌడేపల్లి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వరరావును నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ,మదనపల్లి డి.ఎస్.పి,టూ టౌన్ సీఐల అదేశాల మేరకు పట్టణంలో శాంతిభద్రతలను పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.టూటౌన్ పరిధిలో దొంగతనాలు,అసాంఘిక కార్యకలాపాలను అరికడతామని,రాత్రిపూట గస్తీని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.బాధితులు ధైర్యంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమ సమస్యలను తెలియజేయవచ్చునన్నారు.

## చంద్రశేఖర్ ఆజాద్‌కు ఘన నివాళులు

ఖాజీపేట మేజర్ న్యూస్ : ఖాజీపేట కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య సంగ్రామ అజరామర విప్లవకారుడు చంద్రశేఖర్ ఆజాద్ 95వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు సమర్పించారు.బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసి చివరి శ్వాస వరకు లొంగని ఆజాద్, 1931 ఫిబ్రవరి 27న అల్ఫ్రెడ్ పార్క్ (ప్రస్తుతం ఆజాద్ పార్క్), ప్రయాగరాజ్ లో అమరుడైన విషయం స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో చరిత్రకారులు షేక్ ఇంతియాజుద్దీన్, పూలు మహబూబ్ బాషా, డ్రామా ఆర్టిస్ట్ రామయ్య, బైరి రవి, గడ్డం చంద్ర, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



# జనసేన పార్టీ కార్యాలయంపై దాడి చేసిన వారిని శిక్షించాలి

**– దాడి చేసిన కుట్ర దారులను పై చర్యలు తీసుకోవాలి**

**– రాష్ట్ర పోలీస్ శాఖను కోరిన జనసేన పార్టీ నాయకులు పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి**

రాయచోటి రూరల్ మేజర్ న్యూస్: మంగళ గిరి జనసేన పార్టీ కార్యాలయం పై దాడి చేసిన వారిని వారి వెనుక ఉన్నటువంటి కుట్ర దారులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర పోలీస్ను జనసేన పార్టీ నాయకులు పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి కోరారు. రాయచోటి పట్టణంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రజా లక్ష్యంగా ముందుకు వెళ్తున్నటువంటి జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పార్టీ కార్యాలయం పై దాడికి పాల్పడడం చాలా బాధాకరం అన్నారు. ఇందుకు కారుకులైన వారిని, ప్రోత్సహిస్తున్న వారిని కూడా పోలీసులు త్వరలోనే శిక్షించాలని మేము రాయచోటి జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పునరావృతం కాకుండా బాధితులపై కఠినమైనటువంటి చట్టాలను అమలు



చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు ప్రదీప్, పవన్, విజయ్, రెడ్డి ప్రసాద్, కొండ, దినేష్, సంజీవ లు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో వాసవిమాత ప్రాకారోత్సవం

**– తోటంశెట్టి చంద్రశేఖర్**



వేంపల్లె మేజర్ న్యూస్: భక్తీ శ్రద్ధలతో వాసవిమాత ప్రాకారోత్సవాన్ని నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ వెల్లడించారు. శుక్రవారం స్థానిక శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో పంచామృతాభిషేకం, కుంకుమార్చన తదితర విశేష పూజలు నిర్వహించారు. అలాగే రాత్రి ఆలయంలో వాసవిమాతను పీఠంపై కొలువుతీర్చి ప్రాకారోత్సవం చేశారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో లలితా సహస్ర నామావలి, అష్టోత్రాలు పఠించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ నిర్వాహకుడు మిట్టామోహన్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.